





# యోగీశ్వరుల సందేశాలు

బ్రహ్మర్షి
తటవర్తి వీరరాఘవరావు







బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో....

# యోగీశ్వరుల సందేశాలు




రచన & ప్రచురణ : బ్రహ్మర్షి తటవర్తి రాఘవరావు

ప్రథమ ముద్రణ : ఫిబ్రవరి, 2025

కాపీలు : 2,000

వెల : రూ. 60/-



పుస్తకముల కొరకు

తటవర్తి వీర రాఘవరావు


తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర.

సెల్ : 9440309812

# విషయ సూచిక


1. యోగీశ్వరుల సందేశాలు ........................................ 3
2. ఆదిశంకరాచార్యుల వారి సందేశం.............................. 10
3. "సత్య సాయిబాబా వారి సందేశం" ........................... 16
4. "బ్లేవట్స్ కి సందేశం" ............................................ 20
5. "మాణిక్యేశ్వరి మాత సందేశం"............................... 30
6. వేదాలు.................................................................. 33
7. "మలయాళ స్వామి సందేశం".................................. 42
8. వేదవ్యాసుల వారు ................................................ 49





బ్రహ్మర్షి పత్రీజీ ఆశీస్సులతో...
తటవర్తి వీరరాఘవరావు, శ్రీమతి రాజ్యలక్ష్మి దంపతులచే

**ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం**

*భీమవరంలో ప్రతీ నెలా 1, 2, 3 తేదీలలో పూర్తి రెసిడెన్షియల్ పద్ధతిన ఆత్మజ్ఞాన శిక్షణా శిబిరం నిర్వహించబడుతుంది. ఎన్ని రోజులు ధ్యానం చేసినా ధ్యానంలో పురోగతి సాధించలేనివారు, ఆలోచనలతో ఇబ్బంది పడేవారు ఈ శిబిరంలో పాల్గొంటే ఒకే సిట్టింగులో మూడు లేక నాలుగు గంటలు ధ్యానం చేయగల స్థితికి చేరుకుంటారు. పరిమిత సభ్యులకు మాత్రమే అవకాశం ఉన్నందున ముందుగా మీ పేర్లు నమోదు చేసుకోండి.*

*నిర్వహించు ప్రదేశం: శ్రీ వెంకటేశ్వరస్వామి వారి మందిరం, నరసింహపురం, ఉండి రోడ్, భీమవరం.*

*ప్రవేశం : మూడు రోజులకు భోజనం, వసతి ఉచితం*

వివరాలకు : **తటవర్తి వీరరాఘవరావు,**
*తటవర్తి వారి వీధి, భీమవరం - 534 201.*
*సెల్ : 94403 09812, 94901 71853*

# యోగీశ్వరుల సందేశాలు

యోగీశ్వరులు అంటే సామాన్యమైన వారు కాదు, యోగుల్లో గొప్పవారు. వారినే బుద్ధుడు ఉత్తమ పురుషుడు అన్నారు. శ్రీకృష్ణుల వారు పండితుడు అన్నారు. పత్రి గారు యోగీశ్వరుడు అన్నారు. మరి వాళ్ళందరూ సృష్టిలో ఒక గొప్ప స్థితికి ఎదిగారు. వారి లక్ష్యం ఏమిటంటే? అందరూ ఆ స్థాయికి రావాలన్నదే వారి లక్ష్యం. అందుచేత ఆ స్థాయికి చేరుకోవాలి అంటే ఏం చేయాలో వారు సామాన్య మానవులకీ బోధించారు.

వాటి గురించే ఇప్పుడు మనం తెలుసుకుంటున్నాం. పత్రి గారు భూమ్మీదకి వచ్చిన కారణం కూడా అదే. అందరిలోని అజ్ఞానాన్ని తొలగించి, జ్ఞానవంతుల్ని చేయడానికే. ఆయన జీవించి వున్నంత కాలం అహర్నిశలూ కృషి చేశారు. అందుచేత ఎవరు ఆ సందేశాలు బాగా అవగాహన చేసుకుని ఆచరిస్తారో వారికి తిరుగు లేదు.

వారు కూడా యోగీశ్వరులలాగే గొప్పవారు అవుతారు. అందుకే మనం ఇంతలా అధ్యయనం చేస్తున్నాం, తెలుసుకుంటున్నాం. పత్రి గారు ఒక సందర్భంగా అన్నారు. ఇప్పుడు నేను ఏవో కొత్తవి తీసుకుని వచ్చి మీకు చెప్పట్లేదు. ఇంతకుముందే ఎంతోమంది యోగీశ్వరులు, పండితులు చెప్పిన విషయాలే నేను చెప్తున్నాను అన్నారు. దాన్ని బట్టి వాళ్ళందరూ చెప్పినవి ఎంత గొప్పవో అర్థం చేసుకోండి.

అందుచేత వాటిని మనం తెలిగ్గా తీసిపడేయకూడదు. వాటిని బాగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేయాలి. ఎందుచేతంటే వాళ్ళు దేహానికి అంత ప్రాముఖ్యం ఇవ్వలేదు. కారణం దేహం అశాశ్వతం, కొన్నాళ్ళు వుంటుంది, తర్వాత బూడిదలో కలిసిపోతుంది, అంటే నశించి పోతుంది. కానీ ఆత్మ శాశ్వతం. అందుచేత వాళ్ళు ఏం చెప్పినా ఆత్మ

గురించే, ఆత్మ కోసమే చెప్తారు.

గొప్పవాళ్ళు దేహం గురించి చెప్పారు అనుకుంటే మీరు చాలా తెలివి తక్కువ వాళ్ళనే అనుకోవాలి. వాళ్ళు దేహం గురించి చెప్పరు, దేహ లాభాలు చెప్పరు, ఆత్మ గురించే చెప్తారు, ఆత్మ లాభాల గురించే చెప్తారు, ఆత్మ ఉన్నతి కోసమే చెప్తారు, ఆత్మ అభివృద్ధికే చెప్తారు. అందుచేత మనకి గొప్పవాళ్ళు చెప్పే దాంట్లో బాహ్యార్థం తెలుస్తుంది కానీ అంతరార్థం తెలీదు.

అది తెలుసుకోవడమే మనం చేయాలి. ఉపనిషత్తుల్లో వేదవ్యాసుల వారు చెప్పినటువంటి విషయం ఈరోజు తెలుసుకుందాం. అది ఏమిటంటే

**'పరోపకారం పుణ్యం, పరపీడనం పాపం'**

దీని అర్థం పరలోకంలో ఉండే ఆత్మకు చేసే ఉపకారమే పుణ్యం, పరలోకంలో ఉండే ఆత్మకు చేసే అపకారమే పాపం. అంటే ఆత్మకు ఉపకారం చేస్తే అది పుణ్యం, ఆత్మకు అపకారం చేస్తే అది పాపం అని తెలుసుకోవాలి.

సాధారణంగా పరోపకారం అంటే పరులకు చేసే ఉపకారం అని అర్థం వస్తుంది. మనం కూడా చెప్పుకుంటున్నాం, ఏ పని చేసినా ఇది ఆత్మకు లాభమా? దేహానికి లాభమా? అన్నది ఆలోచించుకోవాలి అని. ఎందుచేత అంటే ఆత్మ లాభం కోసమే ఈ దేహం కాబట్టి.

అందుచేత ఈ దేహంతో ఆత్మకు ఉపకారం కలిగించే, లాభం కలిగించే పనులే పుణ్యం. ఆ పుణ్యమే మానవుని మోక్షానికి తీసుకు వెళ్ళగలుగుతుంది. ఆత్మకు నష్టం కలిగించే, అపకారం చేసే పనులు చేస్తే, ఆత్మ ఉన్నత లోకాలు కాదు కదా, అధో లోకాల్లో ఉండిపోవాల్సి వస్తుంది. పరలోకం నుంచి ఇక్కడికి వచ్చింది ఆత్మ లాభం కోసం కానీ ఆత్మను నష్టపెట్టడానికి కాదు కదా?

పత్రి గారు ఒక విషయం చెప్పారు. ఏమని చెప్పారంటే ఇతరులకు నష్టం కలిగిస్తే, బాధ కలిగిస్తే, దుఃఖం కలిగిస్తే పాపము అన్నారు. అలాగే ఇతరులకు లాభం కలిగిస్తే, ఇతరులకు సేవలు చేస్తే, అది పుణ్యం అన్నారు. ఈ రెండూ అంటే పాపమూ, పుణ్యం చాలా మందికి తెలుసు. కానీ నీకు నువ్వు ఉపకారం చేసుకుంటే అది మోక్షం అన్నారు. నీకు అంటే? ఆత్మ.

ఆత్మకు ఉపకారం చేస్తేనే మోక్షం అని మర్చిపోకూడదు. ఆత్మకు ఏది లాభిస్తుంది? అంటే ఆత్మ సేవలు అని మనం చెప్పుకుంటున్నాం. అందుచేత పాపం కాదు, పుణ్యం కాదు ఆత్మ సేవలు చేయాలి అని తెలుసుకోవాలి. పత్రి గారు ఆత్మకు లాభం కలిగించే సేవలే చేయాలనేవారు.

ఎందుచేతంటే నాకు పత్రిగారు పరిచయమయ్యాక అర్థమైంది అంతకుముందు నాకు ఇంత అవగాహన లేదు. ఫస్ట్ టైం పత్రిగారు భీమవరం వచ్చినప్పుడు నేను చేసే కొన్ని సేవలు ఆయనకు చూపెట్టాను. వెంకటేశ్వర స్వామి మందిరం కట్టించడం, హోమియోపతి వైద్యశాల నడిపించడం, ఆడవాళ్ళకి ఉచితంగా మేడం చేత ట్రైనింగ్ సెంటర్ పెట్టించడం, ఇంకా చాలా చాలా సేవలు చేసేవాళ్లం.

ఆ సేవలు చూసి అంతకు ముందు ఇంకొక గురువుగారు వచ్చి చాలా సంతోషపడిపోయాడు. ప్రజా బంధువులని బిరుదిచ్చి మరీ సత్కరించాడు. నేను ఎంతో సంతోషపడ్డాను. కానీ పత్రి గారు ఇవన్నీ చూస్తూ కూడా ఏం మాట్లాడలేదు. ఎలా మొహం పెట్టారంటే ఇవేం పనులు అన్నట్టుగా ఉంది ఆయన ఫేస్.

నేను ఆశ్చర్యపోయాను. ఇంత గొప్ప పనులు చేస్తుంటే, ఆయన అంతలా పొగొడితే, ఈయన ఒక్క మాట కూడా అనలేదే అనుకున్నాను. నాకేం అర్థం కాలేదు. కానీ తరువాత అర్థమైంది. ఆయన భీమవరం వచ్చే

ముందు విజయవాడ వచ్చారని తెలిసి నేను విజయవాడ రాఘవరావుగారి ఇంటికి వెళ్ళాను. అక్కడ ఆయన ఏం చేశారంటే ఒక కాన్సెప్ట్ చెప్పారు. ప్రత్యేకించి నాకోసం చెప్పారు అని అనుకున్నాను. నాకోసమే చెప్పారు కూడా.

ఆయన ఏం చెప్పారంటే లోకంలో అందరూ 'మానవ సేవే మాధవ సేవ' అనుకుంటారు. కాదు కాదు 'మాధవ సేవే మానవ సేవ' అన్నారు. ఆయన చెప్పేవన్నీ రివర్స్ గానే కనిపిస్తాయి. కారణం అంతా నేను దేహమనే భావంతో ఉన్నారు కాబట్టి.

మాధవ సేవ అంటే ఆత్మ సేవ. ఆత్మే మాధవుడు. ఆత్మ సేవే అసలైన సేవ అని చెప్పారు. మాధవ సేవే మానవ సేవ అని పత్రిగారు వ్రాసిన పుస్తకం కూడా ఉంది. అందుకే నేను ఉచిత హెూమియో హాస్పిటల్ మూసేసాను. మేడం నడిపే మహిళల ఉచిత ట్రైనింగ్ సెంటర్ మూసేసాం, ఇంకా కూలింగ్ వాటర్ సప్లై చేసేవాళ్ళం, ఇలా ఏవో కొన్ని చేసేవాడిని అన్నీ ఆపేసాను.

కారణం ఇవన్నీ ఇతరుల దేహానికి లాభం కలిగించేవి. ఈ దేహ సేవల వల్ల దేహం లాభపడుతుంది, కాని దేహం అశాశ్వతం. అందుచేత ఆ ఫలితం కూడా తాత్కాలికం అవుతుంది.

కాని నేను ఆత్మను. శాశ్వత మైన ఆత్మకు కలిగే లాభం శాశ్వతం. ఆత్మకు కలిగే లాభం వల్ల, ఆత్మ ఉన్నత స్థితి పొందుతుంది. అది శాశ్వతంగా నిలుస్తుంది అన్నది అర్థమైంది.

అప్పుడు భీమవరం మూడు రోజుల క్లాసు పెట్టడం, అన్ని ఊళ్లూ తిరిగి ఈ ధ్యానాన్ని చెప్పడం, ఇలాంటి కార్యక్రమాలు చేయడం మొదలు పెట్టాము. అందుకే నేను ఆత్మజ్ఞానం బోధించడానికి టాప్ ప్రయారిటీ

ఇస్తాను.

ఆత్మ గొప్పది కాబట్టి అన్నిటి కంటే గొప్ప సేవ ఆత్మజ్ఞానాన్ని బోధించడం, ప్రతి ఒక్కరినీ జ్ఞానవంతుల్ని చేయడం, ప్రతి ఒక్కరిలో వున్నటువంటి అజ్ఞానాన్ని తొలగించడం. ఇంతకన్నా గొప్ప సేవలేదు, ఈ సేవ చేసినవాడు పత్రి గారిలా గొప్ప జ్ఞానవంతులు అవుతారు.

నేను కొంతమంది హిమాలయ యోగుల అనుభవాలు కూడా చదివాను. వాళ్ళకి హిమాలయాల్లో ప్రకృతి ఎంతో సహకరించేది. ఎందుకు వీళ్ళ మీదే ప్రకృతికి అంత ఆసక్తి, అభిమానం? ఎందుకు వీళ్ళ మీద అంత శ్రద్ధ చూపిస్తుంది అని అనుకునేవాడిని, కానీ తర్వాత తర్వాత వాళ్ళ జీవితంలో వాళ్ళు పొందిన జ్ఞానాన్ని భవిష్యత్తులో అందరికీ బోధిస్తారని వాళ్ళకి ప్రకృతి సహకారం అందించేదని తెలుసుకున్నాను.

అందుచేత సత్యాన్ని అంటే ఆత్మను వదలకండి, ఆత్మజ్ఞానం సంపాదించుకోండి, ఆత్మజ్ఞానాన్ని అందరికీ బోధించండి, మీకు కూడా ప్రకృతి సహకారం లభిస్తుంది.

అజ్ఞానంలో ఉన్నవాడు చెయ్యకూడని పనులు చేస్తాడు, ఇతరులకి నష్టం కలిగిస్తాడు. లోకంలో అందరూ అజ్ఞానంలో ఉండడం వల్ల, అజ్ఞానంతో వారుచేసే పనులవల్ల, లోకంలో ఎవరూ సుఖ శాంతులతో లేరు. ఇలాంటి స్థితిని మార్చడానికే ప్రతి ఒక్కరిని జ్ఞానవంతులు చేయడానికి ప్రయత్నం చేయాలి.

అందుకే నేను ప్రకృతి విరుద్ధంగా ప్రవర్తించవద్దు, ఏ మాత్రం స్వార్థంగా కానీ, అధర్మంగా వ్యవహరించినా, ప్రకృతి సహకారం నీకు లభించదు అని చెబుతూ వుంటాను.

ఒకసారి నేను పత్రి గారింటికి వెళ్ళినప్పుడు ఆయన

ఏమన్నారంటే? నాయనా మనం ఈ జ్ఞానం పంచుతున్నపుడు ఆ మాస్టర్స్ మన వాయిస్‌తో సందర్భాన్ని బట్టి ఏది చెప్పాలో అది చెప్తారు, తరువాత వెళ్ళిపోతారు.

చూసేవాళ్ళు మనం చెప్తున్నాం అనుకుంటారు. కానీ ఎవరో గొప్ప మాస్టర్ చెప్పి వెళ్ళిపోవడం జరిగింది. అందుకే రమణ మహర్షి ఏమంటారంటే నీ నుంచి వచ్చిన కొత్త విషయం వ్రాసుకో అంటారు. కారణం చెప్పింది నీకు గుర్తు ఉండదు. కారణం అది నువ్వు చెప్పింది కాదు కాబట్టి.

అందుచేత పరలోకంలో ఉండే ఆత్మకు చేసే ఉపకారమే పుణ్యం. ఆ పుణ్యమే మోక్షానికి దారితీస్తుంది. అందుచేత మనం చేసే ఆత్మ సేవలే పుణ్యమనే సంగతి తెలుసుకోండి.


అలాగే ఆత్మకు నష్టం కలిగించే పనులు అంటే జీవహింస చేయడం, మోసగించడం, మోసపు మాటలతోటి ఎదుటివారిని ఆర్థికంగా నష్టపరచడం, తప్పుడు మాటలతో వాళ్ళ దగ్గర డబ్బు సంపాదించాలని చూడడం, ఇవన్నీ ఆత్మకు నష్టం కలిగిస్తాయి. ఆస్ట్రల్ మాస్టర్స్ దాన్ని హర్షించరు, ఎందుచేతంటే అవన్నీ పాపాలు.

అందుకే గుర్తుంచుకోండి అంతరాత్మ క్షోభించింది అంటే ఆత్మకు నష్టం కలిగినట్టే. అంతరాత్మ ఆనందపడింది అంటే అది ఆత్మకు లాభం కలిగినట్టే. అందుచేత ఏ పనులు చేస్తున్నప్పుడు మీకు తెలియని ఆనందం కలుగుతూ వుంటుందో ఆ పనులే చేయాలి. ఏ పనులు చేస్తున్నప్పుడు మీకు లోపల బాధ కలుగుతూ ఉంటుందో! ఆ పనులు చెయ్యకూడదని గుర్తుపెట్టుకోవాలి. అందుచేత అంతరాత్మను అనుసరించిన వారికి తిరుగు లేదని తెలుసుకోవాలి.

అందుకే పత్రి గారు శంకరాచార్యుల వారు చెప్పింది చెప్తూ వుంటారు. "త్రిజగతి సజ్జన సంగతి రేఖా, భవతి భవార్ణవ తరుణే నౌకా" అని. అంటే ఈ మూడు లోకాల్లో సజ్జన సాంగత్యానికి మించింది లేదు. అంటే సత్యం గురించి చెప్పగలిగిన వారి సాంగత్యానికి మించింది లేదు.

ఎవరైనా ఈ దుఃఖ సాగరం నుంచి బయట పడాలి అంటే సజ్జన సాంగత్యం అవసరం. అంటే సత్యం గురించి చెప్పగలిగే వారి సాంగత్యం. అంటే ఆత్మ గురించి, ఆత్మ జ్ఞానం గురించి, ఆత్మ సేవల గురించి, ఆత్మ లాభం గురించి, నిత్యమూ ఎవరైతే చెప్తూ ఉంటారో వాళ్ళే సజ్జనులు. ఆ పనే ప్రతీరోజూ మనం చేస్తున్నాం.

అందుచేత పరోపకారం పుణ్యం అంటే ఆత్మకు చేసే ఉపకారమే పుణ్యం, పరపీడనం పాపం అంటే ఆత్మకు చేసే అపకారమే పాపమని తెలుసుకోవాలి.



# ఆదిశంకరాచార్యుల వారి సందేశం

"ఏక వృక్ష సమారూఢ నానా జాతి విహంగమాం ప్రభతే క్రమసోయాంతి తత్ర కా పరివేదన"

తాత్పర్యం:- చీకటి పడగానే అనేక జాతులైన పక్షులు ఒకే వృక్షాన్ని ఆశ్రయించి విశ్రమిస్తాయి. తెల్లవారగానే ఆ పక్షులు ఆ చెట్టును విడిచి తమ తమ ఆహార సంపాదనకు వెళ్ళిపోతాయి.

అదేవిధంగా కుటుంబమూ, బంధువులతో కూడిన మానవుడు కాలమాసన్నమైనప్పుడు తన శరీరాన్ని, కుటుంబాన్ని, ఇంటినీ వదిలి వెళ్ళిపోతాడు. అందుకు బాధపడవలసిన అవసరం లేదు.

ఇది సృష్టిలో సహజంగా జరిగే విషయం. ఇది తెలుసుకోవడమే జ్ఞానం. ధ్యానం చేసేవారు ఈ విషయాలన్నీ తెలుసుకోవాలి. ఇవి తెలుసుకోకపోతే ఎవరైనా చనిపోతే ఏడుస్తూ కూర్చుంటారు. ఎందుకు ఏడుస్తున్నారంటే? తెలీదు, మావాళ్ళు పోతే ఏడుపు రాకుండా ఉంటుందా? అంటారు

ఒక్క విషయం మీరు తెలుసుకోవాలి. గొప్ప గొప్ప యోగీశ్వరులు ఏమి చెప్పినా సత్యమే చెప్తారు, దానికి తిరుగు లేదు. అది అర్థం చేసుకుని ఎవరైతే ఆచరిస్తారో వాళ్ళు అదృష్టవంతులవుతారు, వాళ్ళ జీవితం ధన్యం అవుతుంది. మానవులు ఎందుకోసం భూమ్మీదకి వచ్చారో అది సాధించిన వారు అవుతారు, వాళ్ళ లక్ష్యాన్ని తొందరగా సాధిస్తారు, వాళ్ళ జన్మని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటారు.

అలాంటి యోగీశ్వరులు లోకం కోసం, లోకుల కోసం తమ జీవితాన్నే త్యాగం చేశారు. రమణ మహర్షి సుఖాలన్నీ వదిలేసి ఏదో కూర్చున్నాడు అనుకుంటారు. ఆయన ఏమి పిచ్చోడు కాదు, ఆయన తరించాడు అందరినీ తరింప చేయాలనే ఆయన ఆశయం. అంటే ఆయన

దుఃఖం నుంచి బయట పడడమేకాదు, అందరినీ దుఃఖం నుంచి బయట పడేయాలనే ఆయన ప్రయత్నించాడు. ఆయన తన సుఖాలు, భోగాలు, సరదాలు అన్ని త్యాగం చేశాడు. అదేవిధంగా శంకరాచార్యుల వారు, ప్రతి యోగీశ్వరుడు జీవించారు.

శంకరాచార్యులు వారు ఏమన్నారంటే చీకటి పడగానే ఒక పెద్ద వృక్షం మీద ఎన్నో పక్షులు వచ్చి చేరతాయి, అంటే కలుస్తాయి. మళ్లీ తెల్లవారగానే అవన్నీ ఆహారం కోసం రకరకాల ప్రదేశాలకి వెళ్ళిపోతాయి.

అదే రకంగా అనేక లోకాల్లో ఉన్నటువంటి మానవాత్మలన్నీ ఒక కుటుంబంలో చేరతాయి. తండ్రిగా, తల్లిగా, కొడుకుగా, కూతురుగా, భార్యగా, భర్తగా ఇంకా బంధువులు ఇలా ఎంతోమంది కలుస్తారు. మళ్లీ వాళ్ళ సమయం అయిపోయినప్పుడు అంటే చనిపోయినప్పుడు ఎవరి దారిన వాళ్ళు వెళ్ళిపోతారు. ఇది సహజం, దీనికి బాధపడవలసిన అవసరం లేదు అన్నారు.

ఎలా వచ్చారో అలా వెళ్ళిపోతారు. ఇది తెలుసుకోక నా కొడుకు, నా కూతురు, నా మనవరాలు, నా మనవడు అంటారు? అంతా కాసేపు కలిసి ఉంటారు అంతే. కానీ ఎవరూ శాశ్వతం కాదు. ఎవరి అనుభవాల కోసం వారు జన్మించారు. కానీ వాళ్ల కోసమే నేను అనుకుంటారు. కాని ఒకరికి, ఒకరికి సంబంధం లేదు, ఎవరి దారిన వారు వచ్చారు ఎవరి దారిన వారు నిష్క్రమిస్తారు.

విజయవాడ జానకి మేడం వాళ్ళ అబ్బాయి ఎంబీబిఎస్ చదువుతాడు. ఈవిడ రోజు అన్నం కలిపి నోట్లో పెడుతూ ఉంటుంది. ఆవిడ వాడికి అన్నం పెట్టడానికి భర్తను వదిలేసి ఢిల్లీలో కొడుకు దగ్గర వుండేది. ఆ కొడుకు కోసమే ఈవిడ జన్మ తీసుకున్నట్టు ఉండేది, ఇప్పుడు మారిపోయిందనుకోండి.

ఆలోచించండి ఎందుకు అంత మమకారం? పక్షులు కూడా

రెక్కలు వచ్చేదాకా పెంచుతాయి. రెక్కలు వచ్చాక వాటి దారిన వాటిని వదిలేస్తాడు. ఇది కూడా అంతే! మేజర్ అయ్యేదాకా బాధ్యత తల్లిదండ్రులదే. మేజర్ అయిన తర్వాత వాడి బాధ్యత వాడిదే. ఇది గ్రహించకపోతే మీకంటే మూర్ఖులు ఎవరూ వుండరు.

ఇలాంటి వాళ్ళందరి కోసమే శంకరాచార్యుల వారు ఈ శ్లోకం చెప్పారు. తాత్కాలికంగా కలుస్తారు. మళ్లీ ఎవరి దారిన వాళ్లు వెళ్ళిపోవాల్సిందే. పర్మనెంట్ గా ఎవరూ వుండరు. కలవడం ఎంత సహజమో. మళ్లా విడిపోవడం అంత సహజం. దానికి బాధపడవలసిన పని లేదు అంటారు.

శ్రీకృష్ణుల వారు కూడా చెప్పారు కదా, **" గతించిన వారి గురించి కానీ, గతించబోయే వారి గురించి కానీ ఎవడైతే శోకించడో వాడే పండితుడు."** అంటే జ్ఞానం ఉన్నవాడు.

ఈ జ్ఞానం మీరు సంపాదించుకునే కొద్ది మీకు దుఃఖం ఉండదు. లేకపోతే విపరీతమైన దుఃఖానికి లోనై ఎందుకు ఈ బ్రతుకు? నా కొడుకు లేకపోతే నేనెందుకు బ్రతకడం, నా కూతురు లేకపోతే నా బ్రతుకు ఎందుకు? నా మనవరాలు లేకపోతే ఎందుకు ఈ బ్రతుకు? అని అనుకుంటే మూర్ఖత్వమే.

దేవుడా ఎంత అన్యాయం చేశావు, నన్ను కూడా తీసుకుపో, ఇలా ఉంటాయి మాటలు. ఎంత అజ్ఞానం చెప్పండి? ఇంత దుఃఖం ఎందుకు పడుతున్నారు? ఈ జ్ఞానం లేకపోవడం వల్లే కదా? అందుచేత ఆ జ్ఞానమే సంపాదించు కోవాలి. జ్ఞానం అన్నది దుఃఖం నుంచి బయట పడడానికి, ఎప్పుడూ ఆనందంగా జీవించటానికి అంతేగానీ దుఃఖ పడడానికి కాదు.

మీరు చూడండి మీరేదో పని మీద ఢిల్లీయో, బొంబాయో వెళ్తారు. అక్కడో పెద్ద హోటల్లో దిగారు, అలాగే అక్కడ వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్ళు ఎంతో మంది ఉంటారు. వారంతా వారి వారి పనుల

కోసం 10 రోజులో, 15 రోజులో అక్కడవుండి పని చూసుకోవడానికి అక్కడికి వచ్చారు. ఆ పనిలో వారు కలవడం వల్ల స్నేహం కూడా ఏర్పడుతుంది, ఎంతో ఆత్మీయులు అయిపోతారు.

కానీ వారి పని అయిపోగానే ఎవరి గ్రామాలకు వాళ్ళు వెళ్ళిపోతారు, అక్కడే ఉండరు. అప్పుడు గమనించండి వెళ్ళిపోవడానికి వారెవరూ బాధపడరే. ఒకవేళ ఆ హెూటల్లో ఇంకా కొన్నాళ్ళు వుందాం అనుకున్నవాడు ఈ వెళ్ళిపోయిన వాడి గురించి ఆలోచించడే. వాడు పని అయిపోయింది వెళ్ళిపోయాడు అనుకుంటూ తన పని తాను చేసుకుంటాడు.

ఇక్కడ కూడా అంతే, ఎవరైనా చనిపోతే ఏ పరిస్థితుల్లో, ఎవరైనా సరే వాడి పని అయిపోయింది అంటే  వాడి ప్రణాళిక ప్రకారమే వాడు వెళ్ళిపోతున్నాడు అని తెలుసుకోవాలి. అంతేకాని వెళ్లిపోయాడే అని బాధపడుతూ, ఇంకో పని చేయడం మానేసి, బాధపడుతూ కూర్చుంటే ఎంత అజ్ఞానం చెప్పండి?

ఆ హోటల్లో ఆ 10, 15 రోజుల్లో బాగా ఫ్రెండ్షిప్ అయింది. అయినా సరే తన మిగితా పని చేసుకోవడం మానేసి వాడు వెళ్ళిపోయాడే అని ఏడుస్తూ కూర్చుంటాడా? ఇంక తన పనేమి చేసుకోడా? అసలు తాను వాడికోసం వచ్చాడా? వాడు వాడి పని కోసం వచ్చాడు, వాడి పని అయిపోయింది వెళ్ళిపోయాడు. నీ పని ఇంకా ఉంది, అందుచేత నీ పని నువ్వు చూసుకో.

అందుచేత జీవించి ఉన్నారు అంటే మీ ప్రణాళిక ప్రకారం మీరు చేయవలసింది ఇంకా ఉంది, కాబట్టి చేయవలసిన దాని మీద దృష్టి పెట్టండి. అంతేకాని ఇక నా జీవితం వృధా! నేను బ్రతికి ఉండడం దండుగ, భగవంతుడు నన్ను కూడా తీసుకు వెళ్ళిపోతే బాగుండును, అనుకుంటూ చావు కోసం ఎదురు చూడడం తెలివి తక్కువ తనం, అజ్ఞానం కూడా.

అందుకే మహాత్ముల, యోగీశ్వరుల యొక్క సందేశాలు వింటూ

ఉండాలి. వాళ్ళు చెప్పేవి ఎంత తెలుసుకుంటే మీరు దుఃఖంలో నుంచి అంత బయట పడతారు, లేకపోతే అంతులేని దుఃఖానికి లోనౌతారు. ఎవరు చెప్పినా అదే చెప్తారు, కృష్ణుడు చెప్పినా అదే, శంకరాచార్యులు చెప్పినా అదే, పత్రిగారు చెప్పినా అదే.

ఓ సందర్భంలో పత్రిగారు ఒక విషయం చెప్పారు. ఒకావిడ పత్రిగారి దగ్గరికి ఏడుస్తూ వచ్చిందట, మా అమ్మ చనిపోయిందండి అంటూ. అప్పుడు పత్రిగారు తిట్టారట, చనిపోయింది మీ అమ్మ కాదు నీ బుద్ధి అని అన్నారట. మరి ఆవిడకు ఆ దుఃఖంఎందుకు వచ్చింది? బుద్ధి లేదు కాబట్టి, బుద్ధి ఎందుకు లేదు? సరైన  ధ్యానం చేయలేదు కాబట్టి.

ఆవిడకి ధ్యానం తెలుసు, కానీ ధ్యానం సరిగ్గా చేయదు. అందుకే బుద్ధి ఎదగ లేదు, ఇంక జ్ఞానం ఎక్కడ ఉంటుంది? అసలు బుద్ధి, జ్ఞానం రెండు సంపాదించుకోవడానికే ధ్యానం.

గుర్తువుంచుకొండి సృష్టి ఇలాగే కొనసాగుతూ ఉంటుంది. మీరు జ్ఞానం కోసం భూమ్మదకి ఎలా వచ్చారో, మీ పిల్లలు అలాగే వచ్చారు. మీ తల్లిదండ్రులు అలాగే వచ్చారు. ఎంతో కొంత జ్ఞానాన్ని సంపాదించుకొని వెళ్ళాలి.

అందుకే మనం జ్ఞానానికి టాప్ ప్రయారిటీ ఇస్తున్నాం. ఇప్పుడు మన పని అందరికీ జ్ఞానం బోధించడం, నాపని జ్ఞానంలో మిమ్మల్ని మాస్టర్లుగా చేయడం అదే నా ఆశయం. జ్ఞానం పొందాలంటే చాలా శ్రద్ధ ఉండాలి, క్రమ శిక్షణ కూడా పాటించాలి.  ఒక్కసారే ఓ శంకరాచార్యులులా, ఓ బుద్ధుడులా అయిపోరు. కష్టపడితే కొద్ది కొద్దిగా జ్ఞానం పెంచుకుంటారు.

ఒక్కసారే ఎలా వస్తుంది? పత్రి గారు నాలుగు విషయాలు చెప్పారు కదా? 1) ధ్యానం, 2) స్వాధ్యాయం, 3) సాంగత్యం, 4) సేవ.

ఈ నాలుగు తప్పనిసరిగా పాటించాలి. ఏవైతే మేము చేస్తున్నామో అవే మీకు బోధిస్తున్నాం.

మీ అందరిలో చాలా మార్పు వచ్చిందని నాకు తెలుసు, ఎదిగారని కూడా తెలుసు. కానీ ఇంకా కృషి చేయాలి, దాంతో సంతృప్తి పడకూడదు. మీ ప్రవర్తనలో మార్పు వచ్చింది, మీ ఆలోచనా విధానంలో మార్పు వచ్చింది, మీ మాటల్లో మార్పు వచ్చింది, పనుల్లో మార్పు వచ్చింది, దాన్ని ఇంకా వృద్ధి చేసుకోవాలి.

ఒకటేనండి లోకంలో జ్ఞాని కంటే గొప్పవాడు ఎవడూ లేడు. జ్ఞానం బోధించడం కంటే గొప్ప సేవ ఏదీ లేదు. అదే నేను చెస్తున్నాను. అలా చేస్తూ వుంటే సమస్యలు తేలిగ్గా పోతాయి, కర్మల యొక్క ఉధృత్తి తగ్గిపోతుంది, కుటుంబంలో సహకారం లభిస్తుంది, అనుకూలమైన వాతావరణం ఏఆర్పడుతుంది, చాలా ప్రశాంతంగా ఉంటారు.

ఒక రకంగా చెప్పాలంటే జీవితం మారిపోతుంది. అందుచేత జ్ఞానం అంత గొప్పదని, జ్ఞాన బోధ ఇంకా గొప్పదని తెలుసుకొండి.

మనం చేసే పనులన్నీ అందుకోసమే. అంతేకాదు మనం చేసే పనులు ఎప్పుడూ ఒకే రకంగా ఉండకూడదు. పత్రిగారు ఏమంటారంటే ఆత్మజ్ఞాని ఎప్పుడూ చేసిందే చేయడు, ఎప్పుడూ కొత్తది చేస్తూనే ఉంటాడట. మీరు కూడా మీ రొటీన్ ని బ్రేక్ చేస్తూ ఉంటే జ్ఞానం ఉన్నట్టే. రొటీన్ బ్రేక్ చేయడం అంటే పిచ్చి పిచ్చిగా చేయడం కాదు.

కొంతమందికి బుర్ర కూడా సరిగ్గా పని చేయదు. అలా అన్నారని ఇంకెప్పుడూ ఈ పెళ్లంతోటేనా అంటూ పెళ్లాన్ని మార్చాలనుకున్నాడనుకోండి వాడికంటే పిచ్చోడు ఇంకెవడూ వుండడు.

శంకరాచార్యుల వారు చెప్పింది ఎవరి పనుల కోసం వాళ్ళు భూమ్మీదకి వస్తారు. వాళ్ళ పనులు అయిపోతే ఎవరి దారిన వాళ్ళు వెళ్లిపోతారు. అందుచేత ఎవరు నిష్క్రమించినా దుఃఖించ కూడదు.

# “సత్య సాయిబాబా వారి సందేశం”

మనం గత కొన్ని రోజులుగా యోగీశ్వరుల సందేశాలన్నీ తెలుసుకుంటున్నాం. ఎందుకంటే జీవితంలో అలాంటి వారి యొక్క సందేశాలు మనం వినకపోతే మన జీవితం అస్తవ్యస్తంగా ఉంటుంది. ఏం చెయ్యాలో తెలీదు, ఏం చెయ్యకూడదో తెలీదు, దేనికి ప్రాముఖ్యం ఇవ్వాలో తెలీదు, దేనికి ప్రాముఖ్యం ఇవ్వకూడదో తెలీదు, ఏం మాట్లాడాలో తెలీదు, ఏం మాట్లాడకూడదో తెలీదు.

దానివల్ల జీవితంలో ఎంతో నష్టపోతాం. ఏమనుకుంటామంటే మనం చేసేదంతా కరెక్ట్ అనుకుంటాం, మనకు తెలిసిందే సరైంది అనుకుంటాం. ఎంతో చేయగలిగి ఏదో అల్పమైనది, నామ మాత్రమైన వాటిని చేస్తూ చాలా సంతృప్తి పడిపోతాం. అందుచేత మరి అటువంటి గొప్ప వాళ్ళ యొక్క సందేశాలు తెలుసుకోవాలి. లేకపోతే ఒక జీవితాన్ని నష్టపోయినట్టే, ఒక జన్మ కోల్పోయినట్టే.

అందుచేత ఈరోజు సత్య సాయిబాబా వారి సందేశం తెలుసుకుందాం.

"Man will realise his mission on earth when he knows himself"

దీని అర్థం “మానవుడు తనని తాను తెలుసుకున్నప్పుడు భూమ్మీద తన ప్రణాళికను తెలుసుకోగలుగుతాడు” .

ఇది సత్య సాయిబాబా వారు ఇచ్చినటువంటి అద్భుతమైన సందేశం. ఎందుచేతంటే ఆయన ఏమన్నారంటే? ఏ మానవుడైనా సరే భూమ్మీదకి వచ్చినప్పుడు, అంటే ఆత్మలమైన మనం భూమ్మీద జన్మ తీసుకోవాలని నిర్ణయించుకున్నప్పుడు ముందు ఒక ప్రణాళిక వేసుకుంటాం.

ప్రణాళిక అంటే భూమ్మీదకి వెళ్లి ఏం చేయాలి? ఏం సాధించాలి?

అన్నవి నిర్ణయించుకొని, దానికి అనుగుణమైన ప్రణాళికలు వేసుకుంటాం. పైన ప్రణాళిక వేసుకొనేటప్పుడు వుండేది ఆత్మ.

అందుచేత ఆత్మకు లాభం కలిగే పనులు చేయాలని, ఆత్మ ఇంకా ఉన్నత లోకాలు చేరుకోవాలని, ఇంకా గొప్పగా ఎదగాలని, ఆ ఉన్నత లోకాల్లో గొప్పవారి సాంగత్యం సంపాదించాలని, ఇంకా ఎన్నో కొత్త కొత్త విషయాలు తెలుసుకోవాలని, ఈ సృష్టిలో ఉన్నటువంటి ఇంకా గొప్ప జ్ఞానం సంపాదించుకోవాలన్నదే ఆత్మ యొక్క ప్రణాళిక.

కానీ ఆత్మ వేసుకున్న ప్రణాళిక భూమి మీద జన్మ తీసుకున్న వెంటనే మరిచిపోతుంది. అందుచేత జన్మించిన తర్వాత తన ప్రణాళిక ప్రకారం జీవించదు, విరుద్ధంగా జీవిస్తుంది, అందుచేత ఎంతో నష్టపోతుంది. కానీ సత్య సాయిబాబా వారు ఏమన్నారంటే? మానవుడు తానెవరో తెలుసుకున్నప్పుడు తన ప్రణాళిక ఏదో తెలుసుకోగలుగుతాడు అన్నారు.

అందుచేత ఏ మానవుడైనా సరే ముందు తనను తాను తెలుసుకునే ప్రయత్నం చేయాలి, లేకపోతే భూమి మీద చేయవలసింది ఒకటైతే చేసేది ఇంకొకటి అవుతుంది. అప్పుడు ఆ జీవితాన్నే నష్టపోయే పరిస్థితి ఏర్పడు తుంది. అందుచేత ఎవరైనా సరే ముందు తాను ఎవరో తెలుసుకోవాలి, అందుకే రమణ మహర్షి కూడా నువ్వెవరో తెలుసుకో అంటారు.

మరి నేనెవరో తెలుసుకోవాలంటే? ప్రస్తుతం ఉండేది శరీరం మాత్రమే కాబట్టి, ఆ శరీరమే తాను అని భావిస్తూ ఉంటారు. ఆ శరీరానికి ఒక పేరు కూడా పెట్టుకుంటారు, అందుచేత ఆ పేరు కూడా నేనే అనే భావంతో ఉంటారు. అందుకే చూడండి ఆ పేరుతో ఎవరైనా విమర్శించినా, దూషించినా వారికి విపరీతమైన కోపం వస్తుంది. విమర్శించిన వారిపై ప్రతి విమర్శ చేస్తారు, దూషించిన వారిని మరల దూషిస్తారు.

దీనికి ముఖ్య కారణం తాను ఆ దేహం అని భావించబట్టే, అందుచేత తానెవరో తెలుసుకోవాలంటే ముందు ఇంకా కొన్ని విషయాలు

తెలుసుకోవాలి. ప్రస్తుతం దేహం ఒకటే కనిపిస్తుంది, కానీ మానవుడు అంటే దేహమే కాదు, దేహంతో పాటు మనసు అన్నది కూడా ఉంది, మనసుతో పాటు ఆత్మ కూడా ఉంది. ఇవన్నీ విచారణ చేస్తే తెలుస్తుంది.

ప్రస్తుతం ఈ మూడు కలిసి ఉన్నాయి. కానీ చనిపోయిన తర్వాత ఈ మూడు రెండు అయిపోతాయి, ఒకటి కాలిపోతుంది, రెండోది పైకి పోతుంది. కాలిపోయేది శరీరం, పైకి పోయేది ఆత్మ. అందుచేత ఆలోచిస్తే పైకి పోయే ఆత్మ నేనా? కాలిపోయే శరీరం నేనా? అన్న ప్రశ్న వస్తుంది.

ఇక్కడ ముందు ఒక విషయం నిర్ధారణ చేసుకోవాలి. అసలు మానవులకు ఇంకా జన్మలు ఉన్నాయా? లేవా? అన్నది. కాని మానవులకు ఇంకా జన్మలు ఉన్నాయని అందరూ అంగీకరిస్తారు. అందుకే హిందూ మతంలో కర్మకాండలు చేస్తారు, కారణం చనిపోయిన వాడు ఇంకా వున్నాడనే ఉద్దేశంతోనే! అంతేకాదు భగవద్గీతలో కూడా మానవులకు ఇంకా జన్మలు ఉన్నాయని ఎన్నో సందర్భాల్లో పేర్కొనడం జరిగింది.

అందుచేత ప్రతి ఒక్కరికి ఇంకా జన్మలు ఉన్నాయని తెలుసు కోవచ్చు. మరి ఇంకా జన్మలు ఉంటే ఉండేది ఆత్మ, అందుచేత ఉండే ఆత్మే తాను అని తెలుస్తుంది. కానీ తాను దేహం అయితే దేహం కాలిపోతుంది, అందుచేత దేహం లేనట్టే! అందుచేత తాను దేహమవుతే ఇంక జన్మలు లేనట్టే! కానీ ప్రతి ఒక్కరూ ఇంకా జన్మలు ఉన్నాయని ఒప్పుకుంటారు, అందుచేత వుండేటటువంటి ఆత్మే తాను అని అర్థమవుతుంది.

అందుచేత ఆత్మయైన తాను పైలోకాల్లో ఒక ప్రణాళిక వేసుకుని క్రిందకి వస్తాడు. క్రిందకి వచ్చి జన్మ తీసుకున్నాక అన్నీ మర్చిపోతాడు. మర్చిపోయి ఎంతసేపూ ఆ కుటుంబంలో, ఆ కుటుంబ వాతావరణంలో అలవాటు పడిపోతాడు. అందరిలాగే జీవిస్తూ ఉంటాడు అందరూ వేటికి ప్రాముఖ్యం ఇస్తే తాను కూడా వాటికే ప్రాముఖ్యమిస్తాడు.

అలాంటి వాళ్లకు ఒక సద్గురువు లభించినప్పుడు ఆయన స్పష్టంగా చెబుతాడు నువ్వు దేహం కాదు, నువ్వు ఆత్మవి నువ్వు ఒక ప్రణాళికతో భూమి మీదకు వచ్చావు, ఆ ప్రణాళిక ప్రకారం జీవించాలి అని చెప్తాడు. ఇవన్నీ తెలుసుకోవాలంటే ధ్యానం చెయ్యి, జ్ఞానం సంపాదించుకో అప్పుడు నీకు అన్ని తెలుస్తాయి అని చెప్తాడు.

ఆ సద్గురువు బోధ అర్థమైన వాళ్ళు ఆయన చెప్పినట్టుగా ధ్యానం చేస్తారు, మెల్లిగా జ్ఞానం సంపాదించు కుంటారు. అప్పుడు వాళ్లకు వాళ్ల ప్రణాళిక అర్థం అవుతుంది, అదే సత్య సాయిబాబా బోధించడం జరిగింది. నువ్వు ఎవరో తెలుసుకుంటే నీ ప్రణాళిక తెలుస్తుంది అని. సద్గురువు వల్ల తాను దేహం కాదు ఆత్మ అని తెలుసుకుంటారు, తన ప్రణాళిక కూడా తెలుసుకొని దానికి అనుగుణంగా జీవిస్తారు, జీవితాన్ని పూర్తిగా ఆత్మకు వినియోగించు కుంటారు.

వీడి ప్రణాళిక జ్ఞానం సంపాదించుకుని,  గొప్ప ఊర్ధ్వ లోకాలు చేరుకోవాలి, అదే ఆత్మకు లాభం కలిగించేది. ఆత్మకు లాభించే జ్ఞానం ఏంత పెంచుకుంటాడో! అంత ఉన్నతమైన లోకం పొంద గలుగుతాడు, వాడు అంత లాభపడినట్టు.

కానీ చాలామందికి తాను ఆత్మ అని తెలియక తాను దేహం అనుకుంటూ అందరిలాగే జీవిస్తారు. దేహసుఖం కోసం ప్రాముఖ్యం ఇస్తారు. దానికి కావలసిన ధన సంపాదనకే జీవితమంతా వెచ్చిస్తారు, కానీ చనిపోయిన తర్వాత తెలుస్తుంది తాను దేహం కాదు ఆత్మ అని, కానీ అప్పటికే అంతా అయిపోతుంది, అప్పుడు ఇంక చేసేదేమీ ఉండదు

అందుకే సత్య స్సాయిబాబా వారు నువ్వు ఎవరో తెలుసుకుంటే? నీ ప్రణాళిక ఏదో తెలుస్తుంది, నువ్వేం చేయాలో తెలుస్తుందని, అపుడు అదే చేస్తావు అని చెప్పడం జరిగింది.

మామూలుగా జీవితంలో అసలు జ్ఞానం మీదే దృష్టి పెట్టరు.

కొంతమంది ధ్యాన మార్గంలోకి వచ్చినా కూడా ఆ పనులూ, ఈ పనులూ చేస్తారు కానీ జ్ఞానం సంపాదించే పని చేయరు. ఎంతసేపూ దేహ లాభాలు, మనస్సు యొక్క కోరికలు. ఆ సేవలూ, ఈ సేవలూ చేస్తారు.

ఈ ధ్యాన మార్గంలోకి వచ్చినా ఏదో ధ్యానం చేస్తారు, శాకాహార ర్యాలీలలో పాల్గొంటారు, ఏదో కొన్ని పుస్తకాలు చదువుతారు. కానీ ఎవరైనా చేయవలసింది తన ప్రణాళిక ప్రకారం జ్ఞానం సంపాదించుకొని ఉర్ధ్వలోకాలు చేరుకోవాలి. అంతేకాని జ్ఞానం లేకుండా పై లోకాలకి వెళ్ళినా ఉన్నతమైన లోకాలు ఎలా పొందుతారు? గొప్ప స్థితికి ఎలా చేరుకుంటారు?

అందుకే సత్య సాయిబాబా వారు నువ్వు ఏ ఉద్దేశంతో భూమ్మీదకి వచ్చావో ఆ ప్రణాళిక నీకు అర్థం కావాలి అంటే ముందు నువ్వు ఎవరో తెలుసుకో. అప్పుడే నీ ప్రణాళిక ఏంటో నీకు తెలుస్తుందని చెప్పారు. ఏంత అద్భుతమైన సందేశం? నువ్వు ఎవరో నువ్వు తెలుసుకోకుండా నీ ప్రణాళిక ఎలా తెలుస్తుంది?

చాలామంది నేను ఆత్మ అన్న సంగతి నాకు తెలుసండి అంటారు. కాని నువ్వు ఆత్మ అని తెలిస్తే సరిపోతుందా? ఆత్మ అన్నట్టుగా నువ్వు జీవించాలి కదా? నీ పనులన్నీ ఆత్మ లాభానికే చెయ్యాలి కదా? నువ్వు మాట్లాడే మాటలన్నీ ఆత్మ లాభానికే ఉపయోగించాలి కదా? అసలు రోజులో ఆత్మ కోసం ఎంత సమయం కేటాయిస్తున్నావు? ఎంతసేపూ నా బాధ్యత అంటూ, ఆ పనులు, ఈ పనులు చేస్తావే కానీ ఆత్మను ఎక్కడ పట్టించుకున్నావు?

అందుకే నేను మొదటి నుంచి చెప్తున్నాను. నేను ఆత్మ అని తెలిస్తే సరిపోదు, తెలిసిన దాన్ని అర్థం చేసుకోవాలాన్నదే నేను చెప్పేది. తెలుసుకోవడం వేరు, అర్థం చేసుకోవడం వేరు. తెలుసుకొన్నవాడు ఊరికే చెబుతాడు, కానీ అర్థం చేసుకున్న వాడు తప్పనిసరిగా ఆచరిస్తాడు.

అందుచేత నువ్వు ఆ జ్ఞానం ఎంత సంపాదించుకుంటే? అంత

ఉన్నత లోకాలు పొందగలుగుతావు, గొప్పవాడివవుతావు, భూమ్మీదకి వచ్చి చేయవలసిన పని చేసిన వాడివవుతావు. .

ఏమండీ 22 సంవత్సరాల క్రితం పత్రిగారి పరిచయం అవ్వక ముందు 53 సంవత్సరాలు. అందరిలాగే జీవితం గడిపాను. పత్రిగారు పరిచయం అయ్యాక నువ్వు దేహం కాదు, నువ్వు ఆత్మ అని చెప్పారు ఆశ్చర్యపోయాను. అప్పుడు మళ్లీ ఆయన చెప్పింది కరెక్టా? కాదా? అన్నది చాలా అధ్యాయనం చేసి, ఆయన చెప్పింది సత్యము అన్న సంగతి తెలుసుకున్నాను.

మరి నేను ఆత్మ అయితే నేను ఏం చేయాలి? ఆత్మకు లాభించేది జ్ఞానము అన్నది తెలుసుకున్నాను. ఇంక అప్పటి నుంచి వ్యాపారాలు మానేసి, ధన సంపాదన మానేసి, జ్ఞాన సంపాదన మొదలు పెట్టాను.

పత్రిగారు చెప్పేవారు కదా నువ్వు జీవించడానికి ఒక రొట్టె ముక్క, ఆవకాయ తొక్క సరిపోదా? అన్నది బాగా అర్థమైంది నాకు. అప్పుడు ధ్యానం చేయడం మీదే కాదు జ్ఞానం సంపాదించుకోవడం మీద కూడా దృష్టి పెట్టాను. జ్ఞానం సంపాదించాలంటే? పత్రి గారు నాలుగు విషయాలు చెప్పారు.

1) శ్వాస మీద ధ్యాస ఉంచి తీవ్ర ధ్యాన సాధన చేయాలి. దాంతో పాటు సాత్వికమైన శాఖాహారం తీసుకోవాలి. ఈ రెండు చాలా స్ట్రిక్ట్ గా నేను పాటించాను.

2) ఆత్మ జ్ఞానానికి సంబంధించిన పుస్తకాలు, అలాగే ఉపనిషత్తులు, భగవద్గీత లాంటి పుస్తకాలు చదవాలి.

3) ఎవరైతే ఆత్మజ్ఞానం గురించి బోధిస్తారో! వారి సందేశాలు వినాలి. ముఖ్యంగా భీమవరంలో ఆత్మజ్ఞానం మీదే సందేశాలు ఉంటాయి. అందుకే నేను భీమవరం మానొద్దు అంటాను. అక్కడ రెండు రకాల లాభాలు వుంటాయి. ఒకటి తీవ్ర సాధన చేయడానికి అవకాశం ఉంటుంది, రెండు

ఈ జ్ఞాన సంబంధమైన సందేశాలు కూడా వినవచ్చు.

4) ఈ మార్గంలో చేసే సేవ. జ్ఞానం సంపాదించుకొని జ్ఞానాన్ని బోధించాలి. మానవుడు చేసే అన్ని రకాల సేవల్లో కంటే కూడా జ్ఞానాన్ని బోధించడం అన్నది చాలా ఉత్తమమైన గొప్పసేవ.

పత్రిగారు పంచింది పెంచబడుతుందని అన్నారు. అందుచేత మీరు జ్ఞానం పెంచుకోవాలి కాబట్టి ముందు జ్ఞానం సంపాదించుకొని తరువాత దాన్ని అందరికీ పంచాలి. ఇదంతా పత్రిగారి ద్వారా నేను ఆత్మను అన్నది తెలుసుకున్న తర్వాత అర్థమైంది.

అందుచేత సత్య సాయిబాబా వారు చెప్పింది చాలా చాలా ముఖ్యం అన్న సంగతి తెలుసుకోండి. సాయిబాబా చెప్పినట్టు మీరు ఎవరో తెలుసుకోండి! మీ ప్రణాళిక ఏదో తెలుసుకోండి! దానికి అనుగుణంగా జీవించండి.


## తటవర్తి రాజ్యలక్ష్మి గారి రచనలు

| | | |
|---|---|---|
| 1) మరోజన్మ | - | రూ.160/- |
| 2) జ్ఞానమాల | - | రూ.70/- |
| 3) దత్తాత్రేయుని 24 మంది గురువులు | - | రూ.70/- |
| 4)మానవుడు యోగిగా ఎదగాలంటే? | - | రూ.60/- |
| 5) ఏది సరైన సాధన? | - | రూ.60/- |
| 6) మానవుని కర్తవ్యాలు | - | రూ.50/- |
| 7) చిత్తవృత్తులు ఎలా ఏర్పడతాయి? | - | రూ.50/- |
| 8) ప్రీతి,భీతి, నీతి | - | రూ.40/- |

పుస్తకముల కొరకు : **తటవర్తి వీర రాఘవరావు**, తటవర్తివారి వీధి, భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్:9440309812,

# "బ్లేవట్స్ కి సందేశం"

యోగేశ్వరులంతా ఎంతో సాధన చేశారు, ఎంతో జ్ఞానాన్ని సంపాదించుకున్నారు. వారు ఎన్నో శక్తులు కూడా సంపాదించారు, ఎంతో అనుభవ జ్ఞానాన్ని కూడా వాళ్ళు పొందారు. అటువంటి వారి సందేశాలు మనకి ఎంతో ఉపయోగపడతాయి, మనం ఎదగడానికి కూడా చాలా సహకరిస్తాయి. అటువంటి యోగీశ్వరుల్లో మేడం బ్లేవట్స్ కి చెప్పిన సందేశం చెప్పుకుందాం.

**"దైవం, భగవంతుడు అంటే భయం పోతేనే జ్ఞాన వికాసం కలుగుతుంది".**

మనమంతా  జ్ఞానం సంపాదించుకోవడానికి, జ్ఞానవంతులు కావడానికే ప్రయత్నిస్తున్నాం. పూర్ణ జ్ఞానం పొందాలని చాలా కృషి చేస్తున్నాం. కారణం పూర్ణ జ్ఞానే సత్యలోకానికి చేరగలడు, జన్మ లేని స్థితికి చేరుకోగలడు. దాన్నే మోక్షం అంటారు, నిర్వాణం అంటారు, వాళ్లే దుఃఖం నుంచి శాశ్వతంగా బయటపడతారు.

మరి ఆ జ్ఞాన వికాసం అన్నది ఎలా కలుగుతుంది? అన్నది మేడం బ్లేవట్స్ కి అద్భుతమైన సందేశం ఇచ్చారు.

"దైవం, భగవంతుడు అంటే భయం పోతేనే జ్ఞాన వికాసం కలుగుతుంది" అని బ్లేవట్స్ కీ అన్నారు.

అంటే దైవం అన్నా, భగవంతుడన్నా భయం ఉంటే మీరు జ్ఞానం పొందలేరు.  మీరు ఏంత సాధన చేసినా, ఎన్ని పుస్తకాలు చదివినా,  ఎన్ని సందేశాలు విన్నా మీరు జ్ఞానం పొందలేరని బ్లేవట్స్ కీ అన్నారు.

అసలు దేవుడంటే మానవులకు  భయం ఎందుకు వుంటుంది? అంటే ఈ ప్రపంచంలో పూర్వకాలం నుంచి,  ఏ మతంలో అయినా సరే ఆచారంగా వస్తున్న అలవాటు ఏమిటంటే? హిందువుల్లో పూజలు చేయడం,

అలాగే క్రిస్టియన్లలో ప్రార్థన చేయడం, ముస్లింలలో నమాజ్ చేయడం.

వీరందరిలో పూజలు చేసినా, ప్రార్థన చేసినా, నమాజు చేసినా దేవుడు కష్టాలనుంచి రక్షిస్తాడని, కోరిన కోరికలు తీరుస్తాడని, చేసిన పాపాలు క్షమిస్తాడనేటటువంటి బలమైన నమ్మకం వుంది. అందుచేత వాటినే పూర్వకాలం నుంచి తరతరాలుగా పాటిస్తూ వస్తున్నారు. అందుచేత వాటికి భిన్నంగా ప్రవర్తించడానికి చాలా భయపడతారు.

ఎందుచేతనంటే? దేవుడంటే భయము, భక్తి ప్రదర్శిస్తేనే ఆయన అనుగ్రహిస్తాడని, కాపాడతాడని భావిస్తారు. అందుచేత హిందువులు గుడికి వెళ్ళినా, క్రిస్టియన్లు చర్చికి వెళ్ళినా, ముస్లింలు మసీదుకు వెళ్ళినా ఎంతో పవిత్రంగా వుంటారు. అక్కడకు వెళ్ళగానే వారి ప్రవర్తన మారిపోతుంది, పనులు మారిపోతాయి, మాట్లాడే విధానం మారిపోతుంది. చూస్తే చాలా ఆశ్చర్యకరంగా వుంటుంది.

కాని బయటకు రాగానే అన్నీ పూర్తి భిన్నంగా మారిపోతాయి. కారణం బయట దేవుడు లేడనే ఉద్దేశ్యం! దీనిని బట్టి దేవుడంటే ఏంత భయమో మనం ఊహించుకోవచ్చు.

దేవుని పట్ల తాను ప్రవర్తించే విధానంలో ఏమాత్రం మార్పువచ్చినా దేవుడు అగ్రహిస్తాడని, కోపగించుకుంటాడని, తమను అనుగ్రహించడని, పైగా ఏదైనా చెడు జరుగుతుందని భావిస్తారు. అందుకే దేవుడంటే అంత భయపడతారు.

వీరందరి ఉద్దేశం దేవుడు వేరే వున్నాడనే, అంటే దేవుడు వేరు, తాను వేరు అన్నదే వారి ఉద్దేశం. అంతేకాదు దేవుడు చాలా గొప్పవాడు, అనంతమైన శక్తి గలవాడు ఆయన ఏదైనా చేయగలడు, నేను సామాన్య మానవుడను అనే అందరూ అనుకుంటారు.

అంతేకాదు మానవుడనైన నాకు సహజంగా కష్టాలు, బాధలు, రోగాలు వస్తూ ఉంటాయి, ఎన్నో కోరికలు ఉంటాయి, అలాగే నేను ఎన్నో

పాపాలు కూడా చేస్తూ ఉంటాను అని అనుకుంటారు. అందుచేత వీటి నుంచి బయటపడాలన్నా, మంచి జీవితం కావాలన్నా ఆ భగవంతుని అంటే దైవాన్ని ఆశ్రయించాలి, అప్పుడు ఆయన వీటన్నిటి నుంచి నన్ను రక్షిస్తాడు, కాపాడుతాడు అనేటువంటి నమ్మకం ప్రతి ఒక్కరిలో, ప్రతి మతంలో నాటుకు పోయింది.

అందుచేత అటువంటి దేవుని పూజించక పోయినా, ప్రార్థించక పోయినా, నమాజు చేయకపోయినా ఆయన కోపగించుకుంటాడు, మనకు ఏదైనా చెడు జరుగుతుంది అనేటువంటి భయం అన్ని మతాల్లోనూ గూడు కట్టుకొని పోయింది. అందుకే హిందువులు గుడికి వెళ్లి పూజలు చేస్తారు, క్రిస్టియన్లు చర్చికి వెళ్లి ప్రార్థనలు చేస్తారు, అలాగే ముస్లింలు మసీదుకు వెళ్లి నమాజు చేస్తారు. అలా చెయ్యకపోతే ఏదైనా కీడు జరుగుతుంది అనేటువంటి భయం అందరిలో నాటుకుపోయింది.

ఈ నమ్మకాల నుంచి ఎవరూ బయట పడలేక పోతున్నారు, సత్యం తెలుసుకోలేక పోతున్నారు. వారికి బోధించే గురువులు, పెద్దలు కూడా వారిలో ఉన్న భయాన్ని తొలగించలేక పోతున్నారు, అందుచేత ఆ భయంలో ఉండిపోతూ జ్ఞానాన్ని పొందలేకపోతున్నారు.

కాని పత్రి గారు వచ్చాక విగ్రహం దేవుడు కాదు, ఆత్మే దేవుడు అన్న సత్యం చెప్పారు. అందుచేత విగ్రహాన్ని ఆరాధించడం కాదు ఆత్మను ఆరాధించండి అన్నారు. ఆత్మను ఆరాధించే మార్గమే “శ్వాస మీద ధ్యాస” ధ్యానం అని చాలా స్పష్టంగా చెప్పారు.

ఈ ధ్యాన మార్గంలోకి వచ్చిన వారికి ఆత్మే దైవమని తెలుసు, ఆత్మను ఆశ్రయించే ఈ ధ్యానం వల్ల ఎన్నో లాభాలు వస్తాయని కూడా తెలుసు. కానీ పూర్వం నుంచి అలవాటయిన విగ్రహారాధన మానడానికి కొంతమంది భయపడతారు.

అందుచేతే చాలామంది విగ్రహారాధన మానట్లేదు. కొంతమంది

ధ్యానమైనా మానేస్తున్నారు కానీ విగ్రహారాధన, పూజలు మానట్లేదు. కొంతమంది ధ్యానం, పూజ రెండూ చేస్తున్నారు. అతి కొద్దిమందే విగ్రహారాధన కాకుండా ఆత్మారాధన అంటే 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం చేస్తున్నారు. కాని విగ్రహారాధన కాకుండా ధ్యానం చేసే వాళ్ళకే జ్ఞాన వికాసం కలుగుతుందని బ్లావెట్స్కీ అన్నారు.

అటువంటివారు మంచి జ్ఞానం సంపాదించుకుంటారు, గొప్పగా ఎదుగుతారు, జ్ఞానంలో పొందే లాభాలన్నీ పొందగలుగుతారు. ఇంకా కొంతమంది పూజలు మానేస్తారు, కానీ దేవుడన్నా, భగవంతుడు అన్నా భయం పోదు. అందుచేత అటువంటి వారికి ఎంత కష్టపడినా సరే జ్ఞానం పెరగదు.

నా విషయానికి వస్తే నేను చిన్ననాటి నుంచి వెంకటేశ్వర స్వామి భక్తుడిని, ప్రతి సంవత్సరం తిరుమల వెళ్ళేవాడిని. అలాంటి నాకు 2002 లో పత్రి గారి పరిచయమైంది, ఆయన ద్వారా విగ్రహం దేవుడు కాదు, ఆత్మే దేవుడని తెలుసుకున్నాను. మొదట్లో నేను నమ్మలేదు.

మెల్లి మెల్లిగా ఉపనిషత్తులు, భగవద్గీత అన్నీ అధ్యయనం చేయడం వల్ల పత్రి గారు చెప్పింది సత్యము అని తెలుసుకున్నాను. మెల్లి మెల్లిగా, నాలో ఉన్న భయం పోయింది, అదికూడా ఒక్కసారే పోలేదు, ఒక్కొక్క విషయం తెలుసుకునే కొద్ది పూర్తిగా పోయింది.

అంతేకాదు పత్రిగారు ఇంకా ఏమని చెప్పారంటే? నువ్వు దేహం కాదు ఆత్మవి అన్నారు. అప్పుడు నేను దేహం కాకపోవడం ఏమిటి అని ఆశ్చర్యం వేసింది, నేను ఆత్మ ఎలా అవుతాను? అన్నది కూడా అధ్యయనం చేసాను. అప్పుడు పత్రి గారు చెప్పినట్టే నేను ఆత్మ అని తెలుసుకున్నాను.

తర్వాత పత్రి గారు విగ్రహం దేవుడు కాదు ఆత్మే దేవుడు అని చెప్పారు.

ఆలోచించండి నేను ఆత్మైనప్పుడు, ఆత్మే దేవుడైనప్పుడు మరి

నేను ఎవరిని? నేనే దైవాన్ని కదా?అప్పటిదాకా దైవం అంటే ఎక్కడో వున్నాడు, ఆయన గొప్ప శక్తివంతుడు, కరుణామయుడు, దయామయుడు, ఆయన్ని ఆశ్రయిస్తే ఆరాధిస్తే కష్టాలు పోతాయి, కోరికలు తీరుతాయి, పాపాలు క్షమించబడతాయి అన్నవి తెలుసుకున్నాను.

కానీ ఇప్పుడు నేనే దేవుడ్ని అని అర్థమైంది. వేదాల్లో "అహం బ్రహ్మాస్మి" అంటే నేనే బ్రహ్మను అని చెప్పబడింది. అప్పుడు నేనే దైవమని స్పష్టంగా అర్థమైంది. మరి నేనే దైవమైనప్పుడు నేను ఎవరికి భయపడాలి? దేనికి భయపడాలి? నేనే ఈ దైవాన్ని అనే నిర్ధారణకు వచ్చినప్పుడు దైవం అన్నా, భగవంతుడు అన్న భయం పోయింది.

అప్పటినుంచి నేను చేసే ధ్యానం వల్ల, స్వాధ్యయం వల్ల, సందేశాలు వినడం వల్ల నాలో జ్ఞానం పెరుగుతూ ఈ స్థాయికి రావడం జరిగింది.

ఇప్పుడు మేడం బ్లావట్స్కి ఈ సందేశం ఎందుకు ఇచ్చారో బాగా అర్థమయింది.

అందుచేత మీరు కూడా జ్ఞానపరంగా ఎదగాలంటే? ముందు దైవం అన్నా, భగవంతుడు అన్నా భయం పోవాలి. దానికి ముందు నేను ఆత్మను అని తెలుసుకోవాలి తర్వాత ఆత్మే దైవం అని కూడా తెలుసుకోవాలి అప్పుడు మీకు నేనే దైవాన్ని అన్నది అవగాహనకు వస్తుంది అప్పుడు పూజలు, ప్రార్థనలు, నమాజులు మానటానికి ఉన్న భయం పోతుంది.

దైవం అంటే భయం ఉంటే నీకు జ్ఞాన వికాసం కలగదు, జ్ఞానం రాకపోతే కర్మలు దగ్ధం కావు, కర్మలు దగ్ధం కాకపోతే మోక్షం రాదు, నీ లక్ష్యం సాధించలేవు. ఇంకా చాలా జన్మలు తీసుకోవాల్సి వస్తుంది.

అందుచేత నీ లక్ష్యం చేరుకోవాలంటే మోక్షం సంపాదించాలి. మోక్షం సంపాదించాలి అంటే కర్మలన్నీ దగ్ధం కావాలి. కర్మలన్నీ దగ్ధం కావాలంటే జ్ఞాన వికాసం కలగాలి. అదే మేడం బ్లావట్స్‌కీ బోధించింది.

నాకు దైవం అంటే భయం పోయినప్పటి నుంచి నా జ్ఞానం ఇంకా పెరుగుతూనే వుంది. మీరు చూస్తూనే ఉన్నారు, ఇప్పుడు నేను ఎన్నో పుస్తకాలు వ్రాసాను, ఎన్నో సందేశాలు ఇస్తున్నాను. నాలాగే మా మేడం కూడా అద్భుతమైన క్లాసులు చెప్పగలుగుతుంది.

ఎవరికైనా దైవమంటే భయం పోతేనే జ్ఞానం కలుగుతుంది, జ్ఞానం కలుగుతేనే ఆ స్థాయికి వస్తారు, గొప్పవాళ్ళు అవుతారు.

అందుచేత మేడం బ్లేవట్స్ కి చెప్పింది సామాన్యమైన విషయం కాదు చాలా అద్భుతమైన విషయం. జ్ఞానం పొందడానికి ఎన్నెన్నో తెలుసుకుంటున్నాం. అన్నిటికంటే ముఖ్యమైన పాయింట్ ఇది. గుర్తుపెట్టుకోండి మీరు ఎన్ని పుస్తకాలు చదివినా, ఎన్ని సందేశాలు విన్నా, ముందు దైవం, భగవంతుడు అంటే భయం పోవాలి.

దైవం అపకారం చేసేవాడు కాదు. అంతా ఉపకారం చేసేవాడు. ఆయన సహకారం నీకు అందుతుంది.

అందుకే వేమన నువ్వే భగవంతుడు అన్నారు.

**బ్రహ్మ మనంగ వేరే పరదేశమున లేదు!**
**బ్రహ్మ మనంగ తానే బట్టబయలు!**
**తన్ను తానెరిగిన తానెపో బ్రహ్మంబు!**
**విశ్వదాభిరామ వినుర వేమ!**

తా:- భగవంతుడు వేరే ఇతర క్షేత్రాలలో లేడు. మానవులు భగవంతుడు ఎక్కడో ఉన్నాడని వెతుకుతున్నారు కానీ తానే భగవంతుడని తెలుసుకోలేక పోతున్నారు. అసలు తాను ఎవరో? తాను తెలుసుకుంటే? తానే భగవంతుడని తెలుస్తుంది. అని వేమన యోగీంద్రుల వారు చెప్తున్నారు.

అంతేకాదు ఆయన నిన్ను నువ్వే ఆరాధించుకోవాలని కూడా చెప్పారు.

**పూజ సేయ సేయ పూజారి తానాయే:**
**పూజ్య వస్తు వెన్న భువిని తానె:**
**ఏడ పూజ సేయు నెల్ల దిక్కుల తానే!**
**తానే నేను, నేనే తాను వేమ!**

తా:- పూజ చేస్తే పూజారి అవుతాం. అంతకుమించి ప్రయోజనం ఉండదు. భూమి మీద పూజింప తగ్గ వస్తువు తానే! అని వేమన యోగీంద్రుడు తెలియజేస్తున్నారు. అంతేకాదు ఎక్కడ పూజ చేస్తాం? అన్ని దిక్కులా భగవంతుడే కదా? అంటే తానే కదా? అంటే నేనే వాడు, వాడే నేను అని తెలుసుకో! అని వేమన చెప్తున్నారు.

అందుచేత ఎవరిని పూజిస్తాం? మనల్ని మనమే పూజించుకోవాలి. అదే అసలైన భక్తి.

ఈ విషయమే ఉపనిషత్తుల్లో కూడా చెప్పబడింది.

" స్వస్వరూపాను సంధానం భక్తిరీత్య భిదీయతే" అని చెప్పబడినది.

నిన్ను నువ్వు ఆరాధించుకోవడమే ధ్యానం. ఎందుచేతనంటే నువ్వే ఆత్మవు, ఆత్మను ఆరాధించుకోవడమే ధ్యానం.

ఇప్పుడు మనమంతా ఆ పనే చేస్తున్నాం. అలా ఆత్మను ఆరాధించే వారు ఈ జన్మలోనే ఎంతో ఎదుగుతారు, ఎంతో గొప్పవారు అవుతారు.

ఇటువంటి సందేశాలు వింటేనే మనలో జ్ఞానం అన్నది పెంచుకునే అవకాశం ఉంది. ఏమీ తెలియకుండా ఏదో కూర్చుని ధ్యానం చేసి, ఏవో శాఖాహార ర్యాలీలు అని ఏదో తిరిగితే, ఏదో క్లాసులు పెట్టినా, ఏం చేసినా నీ జ్ఞానం పెరగదు. అందుచేత జ్ఞానం పెరగాలి అంటే మేడం బ్లేవట్స్ కి చెప్పినట్టు దైవం, భగవంతుడు అంటే భయం పోవాలి అంటే నువ్వెవరో తెలుసుకోవాలి.

# "మాణిక్యేశ్వరి మాత సందేశం"

**"మీరు ఆలోచించే విషయాలు కానీ, మాట్లాడే మాటలు కానీ, చేసే పనులు కానీ, గమనించుకుంటూ వుండాలి"** అన్నారావిడ.

అంటే ఆవిడ మనల్ని, మన గుణాల్ని పరిశీలించుకోమన్నారు. మనం మాట్లాడేది సరైనదా? కాదా? చేసే పనులు సరైనవా? కావా? మీ అంతరాన్ని ఒకసారి పరీక్షించుకోమన్నారు. చేశానా? కాదా? కాదు. చేసిన దాని గురించి నీ అంతరాన్ని పరిశీలించుకో! అలా పరిశీలించుకోకపోతే ఎప్పుడూ ఎదగ లేవు.

అసలు ఈ జ్ఞానం అంతా ఎందుకు ఇస్తున్నాం? అందరూ జ్ఞానవంతులు అవ్వాలని. అందరూ ఎదగాలని. అందరూ దుఃఖం నుంచి బయట పడాలని. మీరే కాదు మీ చుట్టూ ఉన్న వారిలో కూడా మార్పు తీసుకురావాలని. ఇలా ఎన్నో కారణాలు ఉన్నాయి. ఇప్పుడు మీరు చేసే ప్రయత్నం మీరంతా కూడా ఎదగబోయే గొప్ప గొప్ప మాస్టర్లు. దారి తప్పిన సమాజాన్ని సరైన దారిలో పెట్టడానికి నిర్ణయించుకుని వచ్చినటు వంటి మాస్టర్లు.

మీ మీద ఎంత గురుతర బాధ్యత ఉంది, మీరు ఎంత బాధ్యతగా వుండాలి, అదే చెప్పారు మాణిక్యేశ్వరి మాత. నువ్వు ఆలోచించే విషయాలు కానీ, మాట్లాడే విషయాలు కానీ, చేసే పనులు కానీ అంతరాల్లో ఎలాంటి ప్రభావం చూపిస్తున్నాయో ఒక్కసారి గమనించుకోండి అని చెప్పి అన్నారు. సహజంగా ప్రతి ఒక్కరూ రకరకాల మనోస్థితులలో ఉంటారు. వారి మనోస్థితిని బట్టే వారి బుద్ధి పనిచేస్తుంది.

ఆ బుద్ధి ఎదుగుదలను బట్టే వాళ్ళు చేసే పనులు కానీ, మాటలు కానీ, ఆలోచనలు కానీ. అవి సరిగ్గా ఉండొచ్చు ఉండకపోవచ్చు. కానీ

అంతరంలో మనస్సే కాకుండా ఆత్మ కూడా వుంది. ఆత్మ అంటే దైవం. మీరు మాట్లాడేది, చేసేది మీరు గమనించుకోరు కానీ ఆత్మ గమనిస్తూ వుంటుంది. నువ్వు చేసేది ఏమైనా తేడాగా ఉంటే వెంటనే స్పందిస్తుంది.

మాణిక్యేశ్వరి మాత సందేశం ఏమిటంటే ఆ స్పందనని గమనించ మన్నారు. నిజంగా ఈ మార్గంలో ఎదగాలి అనుకునే వారు మీరు చేసే పనులన్నీ కాస్త గమనించుకోవాలి. అప్పుడు సరిచేసుకునే అవకాశం ఉంది. ఈ మార్గం లోకి వచ్చిన ఎవరికైనా సరే అంతరంలోని ఆత్మే సరైన గురువు. బాహ్యంలో ఉన్న గురువులు మనకి కొంతవరకూ సూచనలు చేస్తారు. వాళ్ళు ఎప్పుడూ మీ దగ్గర వుండరు, మీరెప్పుడూ వాళ్ళ దగ్గరుండరు.

కానీ నిరంతరం మీ కూడా, మీ తోడు ఉండేది అసలైన సద్గురువు అయినటువంటి అంతరంలో వున్నటువంటి ఆత్మ. మీరు చేసే పనుల్లో కానీ , మాట్లాడే మాటల్లో కానీ, చేసే ఆలోచనల్లో కానీ ఏమాత్రం తేడా వచ్చినా ఆత్మ సరి చేసే ప్రయత్నం చేస్తుంది. ఆత్మ అంటే ఎవరోకాదు సాక్షాత్తు భగవంతుడు. ఆయనకు తెలియనిదంటూ ఏదీ లేదు, ఆయనకు మించిన గురువు లేరు.

నువ్వు చేసే పనుల్లో ఆయన యొక్క రియాక్షన్ ఎలా ఉంది అన్నది గమనించుకోమంటున్నారు మాణిక్యేశ్వరి మాత. ఆధ్యాత్మికంగా కానీ, ప్రాపంచిక వ్యవహారాల్లో కానీ, ఆయన్ని గమనించుకోండి. మీ తప్పు మీకు చెప్తాడాయన. సరి చేసుకుంటే గొప్పగా ఎదుగుతావు. అహంకారంతో నిర్లక్ష్యం చేస్తే నష్టపోయేది నువ్వే.

మీ తప్పును మీరు గమ్మున అంగీకరించలేరు. నేను చేసేది కరెక్ట్ అని సమర్థించుకోవాలని చూస్తారు. ఇప్పుడు చూశాను బాలకృష్ణని కానీ, రామలక్ష్మీని గాని వెంటనే సరి చేస్కుంటాం అన్నారు. దానికి ఏదో కారణం చెప్పడం కాదు. దాన్ని సమర్థించుకోవాలి అని చూసేవాడు పరమ మూర్ఖుడు. అందుచేత మాణికేశ్వరి మాత సందేశం సామాన్యమైనది కాదు.

ఈ స్థితి మీకు ఎలా వస్తుంది అంటే, మీ సాధన తీవ్రతరం చేసినప్పుడు. ఎందుచేతంటే మీరు ప్రస్తుతం చేసే సాధన, మీ రోజువారి వ్యవహారాలకు న్యూట్రలైజ్ చేయడానికి సరిపోతుంది. కానీ మీ సాధన ఇంకా తీవ్రతరం చేయాలి. అప్పుడే మీలో ఎన్నో మార్పులు వస్తాయి. నేను అందుకే భీమవరం వేదికని బాగా ఉపయోగించుకోమని చెప్తున్నా.

పని చేస్తున్నారు, ఎన్నో విషయాలు తెలుసుకుంటున్నారు. రాత్రి కూడా అవకాశం ఉన్నంత మేరకు ఎన్ని గంటలు కూర్చోగలిగితే అన్ని గంటలకు కూర్చుంటున్నారు. ప్రక్క వాళ్ళతో పోలిక వద్దు.

సాధన తీవ్రతరం చెయ్యాలి అనుకున్నవారు, బుద్ధి బాగా వికసింప చేసుకోవాలి అనుకునేవారు, అంతరాన్ని గమనించే స్థాయికి రావాలని అనుకునేవారు కొంచెం కష్టపడాలి.

పూర్వజన్మ సుకృతం లేకపోతే ఈ మార్గంలోకి రాలేరు. మీరు చేసేవన్నీ కూడా ఆలోచనలవ్వచ్చు, మాటలవ్వొచ్చు, చేతలవ్వచ్చు మిమ్మల్ని ఎలా ప్రభావితం చేస్తున్నాయో గమనించుకోండి. ఇదే మాణిక్యేశ్వరి మాత బోధించింది.

వాళ్లు పైకి సామాన్యంగానే కనిపిస్తారు. అపారమైన జ్ఞాన సంపత్తి గలవారు. బుద్ధిని బుద్ధుడిలా తయారు చేసుకున్నవారు. వారు మాట్లాడే ఒక్కొక్క మాట విలువ కట్టలేనిది. ఊరికే ఒక్కసారి విని వదిలేసేది కాదు.

# వేదాలు

**"పరోపకారార్థం ఇధం శరీరం".**

సాధారణంగా బాహ్యంగా కనిపించే అర్థం ఏంటంటే ఈ శరీరం పరులకు అంటే ఇతరులకు ఉప కారం చేయడం కోసమే ఉంది అన్నట్టుగా వస్తుంది.

కానీ ఆ యోగులు కానీ యోగేశ్వరులు కానీ శరీరం గురించి ప్రస్తావించరు. ఒక్కసారి మీరు ఆలోచించండి. వాళ్ళు ఏది చెప్పినా ఎంతసేపూ ఆత్మను దృష్టిలో పెట్టుకునే చెప్తూ ఉంటారు. మీకు ఆ యోగేశ్వరులు చెప్పినవి అర్థం కావాలి అంటే చెప్పిన వాటిని ఆత్మ దృష్టిలోనే చూడాలి.

నేను పత్రిగారి దగ్గర బాగా గమనించాను. ఆయన ఏం చెప్పినా కూడా ఆత్మ దృష్టిలోనే చెప్తూ ఉంటారు. ఆత్మకు సంబంధించిన జ్ఞానమే ఆయన ఇస్తూ ఉంటారు. కానీ మనం భౌతికంగా, శారీరక పరంగా అర్థం చేసుకుంటాం. నేను అంటే దేహం అనే భావంతో ఉంటాం. నేను అంటే ఆత్మ అని అర్థమైతే ఆత్మ పరంగా అర్థం చేసుకునే ప్రయత్నం చేస్తాం. అప్పుడు మీకు అసలైన సత్యం తెలుస్తుంది.

భగవద్గీత కూడా బాహ్యార్థం వేరు అంతరార్థం వేరు. బాహ్యార్థం అంటే భౌతికమైనది. దేహం నేను అన్న భావంలో అర్థం చేసుకునేది. అంతరార్థం అంటే ఆత్మ నేను అనే భావంతో అర్థం చేసుకునేది. మామూలుగా ఎంతో మంది భగవద్గీత శ్లోకాలు వివరించారు, తాత్పర్యాలు వ్రాశారు.

కానీ పత్రిగారు వ్రాసినటువంటి శ్రీకృష్ణ సందేశం లోని 80 శ్లోకాలు అర్థం చేసుకుంటే భగవద్గీత అంతా మీరు అర్థం చేసుకున్నట్టే. బాహ్య దృష్టితో మీరు ఏది చదివినా, మీరు సరిగ్గా అర్థం చేసుకోలేరు. ఏదైనా ఆత్మ దృష్టితో, సత్య దృష్టితో చూడాలి.

పత్రిగారు రెండు విషయాలు చెప్పారు. ఆయన ఆ రెండే అందరికీ చెప్పారు. ఆ రెండు అర్థం చేసుకుని నేను కూడా వాటినే పట్టుకున్నాను. ఒకటి సరైన ధ్యానము, రెండు సత్యజ్ఞానము. గుర్తుపెట్టుకోండి ఏదో జ్ఞానం కాదు. ఎన్నో రకాల జ్ఞానాలు ఉన్నాయి కాని సత్యజ్ఞానమే అంటే ఆత్మ జ్ఞానమే పత్రి గారు బోధించేది.

ఈ ధ్యానంలోకి రాకముందు నాకు భగవద్గీత సరిగ్గా అర్థం కాలేదు. ఎప్పుడైతే పత్రి గారి యొక్క పుస్తకం చదివానో అప్పుడు పత్రి గారు చెప్పేదానికి, ఇతరులు చెప్పినదానికి చాలా తేడా కనిపించింది.

సంస్కృత భాష తెలుసుకున్న పండితులు, బాహ్యార్థంతోటే వ్రాస్తారు, సత్యం తెలుసుకున్న, సత్యం అనుభవంలోకి తెచ్చుకున్నటువంటి యోగులు ఆత్మ దృష్టితోటే ఆ గీతను వివరిస్తారు. వాటినే నేను గీతా సందేశం అని ఇంకో పుస్తకం వ్రాశాను. జ్ఞానం పెరగాలి అంటే ఎంత బాగా మీరు అధ్యయనం చేస్తూ ఉంటారో! మీ జ్ఞానం అంత బాగా పెరుగుతుంది.

ఊరికే ఏదో చెప్పడము, ఊరికే ఏదో మాట్లాడడం కాదు. అందుచేత అంతటి గొప్పవాడు వ్యాసభగవానుడు. ఆయన ఆ వేదాల్లో చెప్పినటువంటి ఒక వాక్యం ఏంటంటే

**"పరోపకారార్థం ఇదం శరీరం"**

అంటే ఈ శరీరం అన్నది పరులకు ఉపకారం చేయడానికే అన్నది దాని అర్థం కనిపిస్తుంది. కానీ అంతరార్థం ఏమిటంటే?

**"ఆత్మకు పరలోకంలో కలిగే లాభం కోసమే అంటే ఉపకారం కోసమే ఈ శరీరం"** అని తెలుసుకోవాలి.

ఈ శరీరం ఎందుకు? అంటే ఆత్మకు లాభం కలిగించడానికి, ఆత్మ ఉన్నతికి, ఆత్మజ్ఞానం సంపాదించుకోవడానికి, ఆత్మ ఎదుగుదలకి, ఆత్మకు ఉన్నత లోక ప్రాప్తి కలిగించడానికి, ఆత్మను పూర్ణాత్మగా చేయడానికి, ఆత్మను కో క్రియేటర్ గా చేయడంకోసమే ఈ శరీరం.

నువ్వు దేహం అనే భావంతో ఉంటే ఈ శరీరం మాంస పిండం. నేను శరీరం కాదు ఆత్మ అని అర్థం అయితే ఈ మాంసపిండమే మంత్రపిండం అయినట్టు అని సదానంద యోగి చెప్పారు.

ఈ మాంస పిండాన్ని మంత్రపిండం చేయాలి అన్నారు.

అందుచేత ఈ ఆత్మ ఎక్కడి నుంచి వచ్చింది? పరలోకం నుంచి వచ్చింది. భూమ్మీదకి వచ్చే ముందు అంటే తల్లి గర్భంలోకి ప్రవేశించే ముందు పరలోకం నుంచి వచ్చింది.

పరలోకం నుండి వచ్చే ముందు ఒక ప్రణాళిక వేసుకుంటుంది. అక్కడ ఉన్నది ఆత్మ. ఇప్పుడు ఇక్కడ శరీరం, మనసు వున్నాయి కాబట్టి, శరీరమే నేను  అని భావిస్తున్నాం.

కానీ ఆ పరలోకంలో ఉండేది ఆత్మే కాబట్టి ఏం చేసినా ఆత్మ లాభం కోసమే  అన్ని చేస్తాం. అసలు ఇక్కడ దేహం ఉండే పరిస్థితికి, అక్కడ ఆత్మ ఉండే పరిస్థితికి పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇక్కడ ఉంటే చాలా పెద్ద ఇంట్లో ఉండాలనుకుంటారు.

ఇక్కడ ఎన్నో గృహాలు ఎలా ఉన్నాయో, అక్కడ ఎన్నో లోకాలు ఉన్నాయి. ఇక్కడ గొప్ప ఇంట్లోకి వెళ్ళాలని ఎలా అనుకుంటారో, అక్కడ గొప్ప లోకానికి వెళ్ళాలని అనుకుంటారు. ఇక్కడ దేహానికి లాభం కలిగిస్తే,

గొప్ప ఇంట్లోకి వెళ్తాం. దేహానికి లాభం కలిగించేది ధనం. ధనం ఎక్కువ సంపాదిస్తే చాలా గొప్ప ఇంట్లోకి వెళ్తాం, సుఖపడతాం.

కానీ పరంలో గొప్ప లోకానికి వెళ్ళాలి అంటే ఆత్మకు లాభించే జ్ఞానం అవసరం. ఎంత జ్ఞానం సంపాదిస్తే వాడు అంత ఉన్నత లోకానికి చేరుకుంటాడు. చిన్న ఇంట్లో ఉన్నవాడు ఎలా ఫీల్ అవుతూ ఉంటాడో, బాగా క్రీంద లోకాల్లో ఉన్నవాడు అలా ఫీల్ అవుతాడు. నేను కూడా కాస్త పైలోకాలకి వెళ్ళాలి, గొప్ప లోకాలకి వెళ్ళాలి, ఆ లోకాల్లో ఉన్నటువంటి గొప్పవాళ్ళలా నేను కూడా తయారు కావాలి, ఇలాంటి ఆలోచనే అక్కడ వుంటుంది.

నేను ఆ లోకాలకి వెళ్ళాలంటే ఏం చేయాలి? అని అక్కడ కౌన్సిలింగ్ చేసే మాస్టర్స్ ని అడుగుతారు. ఆ కౌన్సిలింగ్ చేసే మాస్టర్స్ ఎవరు అంటే? ఊర్ధ్వ లోకాల్లో అంటే జనాలోకం పైన ఉండే లోకాల్లో అంటే మహాలోకము, తపోలోకము, సత్యలోకంలో ఉండే మాస్టర్స్. వారు ఈ క్రింద లోకాలు అంటే భూవర్లోకం కానీ, సువర్లోకం నుంచి వచ్చినటువంటి వారికి జనాలోకంలో కౌన్సిలింగ్స్ ఇస్తారు.

అప్పుడు వాళ్ళు చెప్తారు, ఎంతసేపూ నువ్వు ఆ క్రింది లోకాల్లోనే ఉంటావా నాయనా, ఇంకా ఎన్నో గొప్ప లోకాలు ఉన్నాయి, నువ్వు అక్కడికి చేరుకో. అక్కడ గొప్ప గొప్ప వాళ్ళ పరిచయం ఏర్పడుతుంది, వాళ్ళ నుంచి ఎన్నో తెలుసుకుంటావు, ఎన్నో నేర్చుకుంటావు. ఇప్పుడున్న జీవితం గొప్పది అనుకుంటున్నావు కాని ఇది కాదు, ఇంకాగొప్ప జీవితం వుంది అని చెపుతారు.

మీరు చూడండి ఏదో మీరు ఒక డాబాలోనో, లేకపోతే ఒక అపార్ట్మెంట్లో ఉంటారు. మీరు అదే గొప్పది అనుకుంటారు. మరి చిరంజీవి

చిన్న అపార్ట్మెంట్ లో ఉండొచ్చుగా కానీ అంత పెద్ద ఇల్లు ఎందుకు కట్టుకున్నాడు? ఆ ఇంట్లో ఉండడం వేరు, చిన్న అపార్ట్మెంట్ లో ఉండడం వేరు.

భూమిమీద ఉండేది దేహమే కాబట్టి, దేహానికి కావలసింది సుఖమే కాబట్టి, ఎంత గొప్ప ఇంట్లో ఉంటే అంత సుఖపడతానని భావిస్తాడు. తల్లిదండ్రులు కానీ, ఇంకెవరైనా కానీ. నువ్వు ఇక్కడ సంపాదించలేకపోతే విదేశాలకి వెళ్ళు, అమెరికా వెళ్ళు, ఆస్ట్రేలియా వెళ్ళు, అక్కడ అవకాశాలు ఉంటాయి బాగా సంపాదించవచ్చు. ఆ డబ్బుతో ఇక్కడ మంచి ఇల్లు కట్టుకొని, హాయిగా సుఖపడొచ్చు అని సలహా ఇస్తారు.

అలాగే ఆ లోకంలో ఉన్నప్పుడు అక్కడ ఊర్ధ్వ లోకాల్లో వున్నటువంటి మాస్టర్స్, జనాలోకం క్రింద ఉండేటువంటి ఈ భువర్ లోకము, సువర్లోకములో ఉన్నవాళ్ళకి కౌన్సిలింగ్ ఇస్తారు. స్వర్గ లోకానికి వెళ్ళడం అన్నది పెద్ద విశేషమైనది ఏం కాదు. నువ్వు జ్ఞానం సంపాదించు. నువ్వు ఎంత జ్ఞానం సంపాదిస్తే అంత గొప్ప లోకానికి చేరుకుంటావు అని చెబుతారు. మరి నేను వెళ్ళాలంటే ఎలాగండి? అని అడుగుతారు. అప్పుడు వాళ్ళు నువ్వు ఆ ఊర్ధ లోకాలకి వెళ్ళాలి అంటే నువ్వు భూమ్మీదకి వెళ్ళి ఓ దేహం తీసుకోవాలి. ఆ దేహంతో 'శ్వాస మీద ధ్యాస' ధ్యానం చేసి జ్ఞానం సంపాదించుకోవాలి అని చెప్తారు.

ఆ జ్ఞానం సంపాదించు కొన్నప్పుడు నీకు ఆ ఊర్ధ్వలోకాలు చేరుకునే అవకాశం లభిస్తుంది అని చెప్తారు. మీరు ఒక్కటే గుర్తుపెట్టుకోండి ఎవరైనా చనిపోయినప్పుడు వారిని తీస్కువెళ్ళడానికి ఇద్దరు సహాయకులు వస్తారు. ఎవరైతే పుణ్యాలు కానీ పాపాలు కానీ చేస్తూ ఉంటారో వారిని తీసుకు వెళ్ళడానికి భువర్లోకము, సువర్లోకంలో ఉండే సహాయకులు వస్తారు.

ఎందుకంటే వాళ్ళు అంతకన్నా పైలోకానికి వెళ్ళలేరు. వాళ్ళు అక్కడి వరకే వెళ్ళగలరు. వీళ్ళని తీసుకు వెళ్ళవలసింది అక్కడికే కాబట్టి, అక్కడి నుంచే పంపబడతారు. కానీ ఎవరైతే జ్ఞానం బాగా సంపాదించు కుంటారో వాళ్ళు పైలోకాలకి అంటే మహాలోకం కానీ, తపోలోకం కానీ వెళ్లే అర్హత పొందుతారు. ఎంత జ్ఞానం సంపాదిస్తే అంత ఉన్నత స్థితి సంపాదించుకుంటారు.

మరి వీళ్ళని ఈ కిందలోక మాస్టర్స్ తీసుకెళ్ళలేరు. అందుకని పైలోక మాస్టర్సే వస్తారు. వాళ్ళు వీళ్ళ అర్హతను బట్టి ఏ లోకంలోకి తీసుకు వెళ్ళాలో అక్కడికి తీసుకు వెళ్తారు. తర్వాత అక్కడ ఉండే సాంగత్యం ద్వారా, ఇంకా ఇంకా ఎదిగే ప్రయత్నం చేస్తారు.

ఇక్కడ విచిత్రం ఏమిటంటే క్రింద లోకాల్లో వున్న వాళ్ళకు వారు చేసిన కర్మలను బట్టే వాళ్ళకి శరీరం ఇవ్వబడుతుంది. కానీ ఈ ఊర్ధ్వ లోకాలు చేరుకున్నవాళ్ళు, జ్ఞానం బాగా సంపాదించుకున్న వాళ్ళకి ఏ రకం జన్మ తీస్కోవాలి? ఏ దేశంలో? ఏ మతంలో? ఏ కులంలో? స్త్రీ గానా? పురుషుడు గానా? డబ్బు వున్నవాడి గానా? అన్న ఛాయిస్ వుంటుంది. చూడండి ఇంజనీరింగ్ కానీ, డాక్టర్ కానీ ర్యాంక్ వస్తే ఛాయిస్ ఉంటుంది. అలాగే జ్ఞానం సంపాదిస్తే ఛాయిస్ ఉంటుంది, అప్పుడు ఇంకా తేలిగ్గా వాళ్ళు ఎదురుగుతారు.

కొంతమంది ఏమంటారంటే ఏమండీ పుణ్యకర్మలే తీసుకోవచ్చు కదా? పాపకర్మలే ఎందుకు తీసుకోవాలి? అని ప్రశ్న వేస్తారు. కానీ వారు చేసినవే పాపకర్మలు, వారి అకౌంట్‌లో వున్నవే పాపకర్మలు, అందుచేత వాటి నుంచే తీసుకోవాలి కానీ, లేని పుణ్యకర్మలు ఎక్కడి నుంచి వస్తాయి? చాలా మందికి ఇదే అర్థం కాదు.

భూమ్మీద ఏమి చేయరు, చేయడానికి ఇష్టపడరు, తెలుసుకోరు. వీళ్ళకి ఎన్నో కోరికలు ఉంటాయి, ఎన్నో ఆశలు ఉంటాయి. ఏమి చేయకుండా ఎక్కడి నుంచి వస్తాయి? అందుచేత ఆ పరలోకంలో ఆత్మకు ఉన్నతి కలగాలన్నా ఆత్మ లాభం కోసం జ్ఞానం సంపాదించుకోవాలి.

అప్పుడు వీళ్ళకి భూమ్మీద వీళ్ళు పొందవలసిన అనుభవాలు, ఇంకా నేర్చుకోవాల్సిన పాఠాలకు తగ్గట్టు జన్మ తీసుకుని అవన్నీ సాధించుకునే ప్రయత్నం చేస్తారు.

అంటే ఈ శరీరం దేనికి తీసుకున్నారు? ఆత్మ కోసం, ఆత్మ లాభం కోసం. అందుకే వేదాల్లో ఈ వాక్యం చెప్పబడింది. ఏమిటంటే? **"పరోపకారార్థం ఇదం శరీరం"** అని. అంటే పరలోకంలో ఆత్మకు ఉపకారం, లాభం కలిగించడం కోసమే ఈ శరీరం అని చెప్పబడింది. వేదాల్లో చెప్పినది అసత్యం కాదు.

రమణ మహర్షి ఈ శరీరాన్ని ఆత్మ కోసం పూర్తిగా ఉపయోగించు కున్నారు. అంతకన్నా వేరే ఉదాహరణ ఏమీ లేదు. కొంతమంది యోగులు, బాలయోగులు ఆత్మ లాభం కోసమే శరీరాన్ని పూర్తిగా ఉప యోగించుకున్నారు. అసలు చాలామందికి నేను ఆత్మ అన్న సంగతే తెలీదు. ఆత్మే తెలియనప్పుడు ఆత్మ లాభం అంటే ఏంటో ఎలా తెలుస్తుంది? అందుచేత ఎంత చెప్పినా అర్థం కాదు.

కొంతమందికి ధ్యానం చేయండి మంచి మార్గంలోకి వచ్చారు, పూర్తిగా సద్వినియోగం చేసుకోండి, భీమవరం క్లాసులు మానకండి, మార్నింగ్ జూమ్ వదలకండి, జ్ఞానాన్ని పెంచుకోండి అని నేను పదే పదే చెప్తున్నాను. ఇంత చెప్పినా నిర్లక్ష్యం చేస్తే దీంట్లోకి వచ్చినా ఒకటే, రాకపోయినా ఒకటే.

నిజంగా నేను ఆత్మను. నేను జ్ఞానం సంపాదించుకోవాలి. నేను ఇంకా ఉన్నతమైన లోకాలకి చేరుకోవాలి అనేటువంటి అవగాహన ఉంటే చాలా సీరియస్ గా చేస్తారు, ఆత్మకు టాప్ ప్రయారిటీ ఇస్తారు.

మేము ఇంటి దగ్గర హాయిగా ఏసీలు వేసుకుని  పని వాళ్ళతో చేయించుకుంటూ హాయిగా వుండొచ్చుగా? ఎందుకు తిరగడం?

నెలలో వారం రోజులో, 10 రోజులు మాత్రమే ఇంటి దగ్గర వుంటున్నాం.   మిగతా రోజులు తిరుగుతున్నాం. ఎందుకు? అంటే జ్ఞానాన్ని పెంచుకోవడం కోసమే. ఈ జ్ఞానం అనంతం. ఎంత నేర్చుకున్నా, ఎంత తెలుసుకున్నా ఇంకా నేర్చుకోవాలి, ఇంకా పెంచుకోవాలి, ఇంకా ఎదగాలి. సత్యలోకంలో ఉన్నవాళ్ళు కూడా ఇంకా ధ్యానం చేస్తున్నారు. శివుడు చేస్తున్నాడు, ఆంజనేయ స్వామి చేస్తున్నాడు, అందరూ చేస్తున్నారు.

అంత గొప్ప స్థితికి వెళ్ళినవాళ్ళు ఇంకా చేస్తుంటే, మనం ఎందుకు చేయ్యం.. భూమ్మీదకి ఎంజాయ్మెంట్ కోసం రాలేదండి. పిల్లల్ని కనీ, వాళ్ళని పెంచడం కోసం, బాగా చదివించడం కోసం, ప్రయోజకులుగా చేయడం కోసం, మనం రాలేదు. వాటితో పాటు ఆత్మను కూడా పట్టించుకోవాలి.

అలా సంసారం, భాద్యతలు అంటున్నారంటే నేను దేహం అన్న అవగాహనలో ఉన్నట్టే. వాళ్ళని ఏమంటాం? సరే నాయనా ఆ పనే చెయ్ అంటాం. పత్రి గారు కూడా కంగారేం లేదు, ఈ జన్మ కాకపోతే ఇంకా 50 జన్మలైనా తీసుకోవచ్చు, 100 జన్మలైనా తీసుకోవచ్చు అంటారు, ఎవ్వరిని బలవంతపెట్టరు.

చూడండి  ఓ ప్రక్క కంగారేమి లేదు పర్లేదు పిల్లల్ని చూసుకో, బాగా డబ్బు సంపాదించుకో, మంచి బిల్డింగ్ కట్టు, పెద్ద కారు కొను, ఇలా చెప్తారు. వినకపోతే, అర్థం కాకపోతే ఏం చెప్తారు? అక్కడికీ అమ్మ కానీ, నేను కానీ, ఎంతసేపు ఆత్మ గురించి, ఆత్మజ్ఞానం గురించి చెప్తూనే

ఉన్నాం. ఏ రోజు సబ్జెక్ట్ తీస్కున్నా ఆత్మ గురించి ప్రస్తావన లేకుండా వుండదు.

ఎందుచేతంటే 350 జన్మలు దాటి ఉన్నారు మీరు అని చెప్తున్నాను. ఈ 350 జన్మలు దేహం తోటి, మనసు తోటి అనుభవించారు, ఇంకా ఏం అనుభవిస్తారు? జన్మ లేని స్థితికి వెళ్ళరా? ఇంకా పైన ఎన్నో లోకాలు ఉన్నాయి. మీ లక్ష్యమైన సత్యలోకం ఎప్పుడు చేరుకుంటారు?

ఈ సృష్టి. అక్కడితో అయిపోదు. అక్కడికి వెళ్ళినా అక్కడ చేయవలసిన పనులు ఉంటాయి. చెప్పారు కదా సత్యలోకం వెళ్తే కో క్రియేటర్ అయినట్టు. కో క్రియేటర్ అయినట్టు అంటే వాడు అక్కడి నుంచి సృష్టి కార్యక్రమంలో పాల్గొంటాడు. అంతకుముందు సృష్టి ఎలా ఉందో, ఆ సృష్టికర్త ఎలా సృష్టి చేశాడో, వీడు కూడా అలా చేస్తూ వుంటాడు. అందుకే వీడ్ని కో-క్రియేటర్ అంటారు.

సృష్టికర్త క్రియేటర్. ఆయన లాంటి పనులే వీడు చేస్తాడు కాబట్టి వీటిని కో క్రియేటర్ అంటారు. అందుచేత వేదాల్లో చెప్పబడినటువంటి ఈ వాక్యం **“పరోపకారార్థం ఇదం శరీరం”** అంటే ఆత్మకు పరలోకంలో కలిగే ఉపకారం కోసమే ఈ శరీరం అని తెలుసుకోవాలి.

# “మలయాళ స్వామి సందేశం”

**“మానవుడు తన ప్రయత్నం చేత ఈ జన్మలోనే దైవత్వాన్ని పొందవచ్చు”.**

దైవత్వాన్ని పొందడమే మానవ జీవిత లక్ష్యం. మనమంతా కనపడే దేహం కాదు, ఆత్మలం. ఆత్మలమైన మనం ఒక పూర్ణాత్మ నుంచి కానీ, మూలాత్మ నుంచి కానీ విడువడ్డాం. విడువడిన మనకి ఆ మూలాత్మ, లేక ఆ పూర్ణాత్మ  ఒక లక్ష్యాన్ని నిర్దేశించింది. నువ్వు నా స్థాయికి ఎదిగేదాకా జన్మలు తీసుకుంటూనే ఉంటావు, ఎప్పుడైతే  దైవత్వాన్ని పొందుతావో ఇంక నీకు జన్మలు ఉండవు అన్నదే ఆ  లక్ష్యం.

ఆ తరువాత ఆత్మ అయిన మనల్ని తల్లి గర్భంలో ఉన్న  ఒక శరీరంలో ప్రవేశ పెట్టడం జరిగింది. ఆ శరీరంతో జన్మ తీసుకున్నాక, మన జన్మ పరంపర ప్రారంభం అవుతుంది. ఇంక అక్కడి నుంచి అలా జీవిస్తూ, రకరకాల కర్మలు చేస్తూ, వాటి ఫలితాలు కష్టాల రూపంలో అనుభవిస్తూ, గొడవలు, తగువులు, సమస్యలు, బాధలు, వీటిలో నలిగిపోతూ, ఏంటో అర్థం కాక, ఎలా బయట పడాలో తెలియక, ఒక రకంగా చెప్పాలంటే అయోమయంలోనే ఉంటామని చెప్పుకోవచ్చు.

ఏదో రకంగా కష్టపడి ఒక జన్మ పూర్తి చేసుకుంటే, మళ్లీ ఇంకొక జన్మ వస్తుంది. ఈ జీవితం అయిపోతే ఇంకో శరీరంతో ఇంకో జీవితం వస్తుంది. మళ్లీ ప్రయాణం, కష్టాలూ, బాధలూ మామూలే. దీనికి అంతం ఎప్పుడు? అన్న ఆలోచన వచ్చినప్పుడు సద్గురువును ఆశ్రయించి, ఆయన ద్వారా జీవిత లక్ష్యాన్ని సాధించాలని తెలుసుకుంటాం. అదే దైవత్వాన్ని పొందడం, అప్పుడు మరలా భూమి మీదకి రావాల్సిన అవసరం లేదని సద్గురువు ద్వారా తెలుసుకుంటాం.

పత్రిగారు అందరూ దైవాలమనే అంటారు! కానీ మనం మానవులుగానే ప్రవర్తిస్తున్నాం. అందుచేత దైవాలమైన మనం దైవంలా ప్రవర్తించే స్థాయికి ఎదగాలి. కాని దేవుడు అవ్వడం అంటే అంత తేలికా? దానికి ఎన్నో జన్మలు తీసుకోవాలి అని మనం అనుకుంటూ ఉంటాం. కానీ మలయాళ స్వామి వారు ఏం చెప్పారంటే? మానవుడు తన ప్రయత్నం చేత ఈ జన్మలోనే దైవత్వాన్ని పొందవచ్చు అన్నారు.

పత్రి గారు కూడా ఈ జన్మనే ఆఖరి జన్మ చేసుకోవాలి అని చెప్తూ ఉంటారు. ఆ దైవత్వాన్ని పొందడాన్నే ఆత్మ సాక్షాత్కారం అని, బ్రహ్మజ్ఞానం పొందడం అని కూడా అంటారు. దానినే మోక్షం అంటారు, నిర్వాణం అంటారు.

శిరిడీ బాబా కూడా ఆత్మ సాక్షాత్కారం అంటే దైవత్వాన్ని పొందడం ఎలాగో? చెప్పారు.

**"ముముక్షత లేదా ముక్తి పొందాలనే తీవ్రమైన కోరిక వుండాలి"** అన్నారు.

ఎవ్వరికైనా సరే ఈ కోరిక చాలా తీవ్రంగా ఉండాలి. ఆ స్థితి ఈ జన్మలోనే పొందాలంటే ఆ కోరిక చాలా తీవ్రాతి తీవ్రంగా ఉండాలి. నీకు వేటి మీద వ్యామోహం ఉన్నా! అది ఈ జన్మలో సాధించలేవు. ఏదో నువ్వు చేసే ప్రయత్నం వల్ల కొంత వరకు సాధించవచ్చు, కానీ పూర్తిగా ఈ జన్మలోనే సాధించలేవు.

అందుకే షిరిడీ బాబా ఏమన్నారంటే? ముముక్షత అంటే మోక్షం పొందాలనేటువంటి కోరిక అంటే ముక్తి పొందాలనే తీవ్రమైన కాంక్ష వుండాలన్నారు. ఇంకా ఆయన ఏం చెప్పారంటే ?

**"ఎవడైతే తాను బద్ధుడనని అంటే బంధంలో వున్నానని గ్రహించి, ఆ బంధాల నుంచి బయట పడటానికి కృత నిశ్చయుడై అంటే తీవ్రంగా**

**నిర్ణయించుకున్నవాడై, ఇతర సుఖాలను లక్ష్యపెట్టక, తీవ్రంగా శ్రమపడి అంటే బాగా కష్టపడి, ఆ లక్ష్యాన్ని సాధించడానికి అంటే ఆత్మ సాక్షాత్కారాన్ని పొందటానికి అంటే దైవత్వాన్ని పొందడానికి ప్రయత్నించే వాడు కచ్చితంగా ఈ జన్మలోనే సాధించవచ్చు".**

ఇదే మలయాళ స్వామి వారు కూడా చెప్పారు.

ఎవరైనా సరే ముందు నేను బంధంలో ఉన్నాను, బందీ అయి ఉన్నాను అన్నది తెలుసుకోవాలి. మనం ఏమనుకుంటామంటే? జైల్లో వున్నవాళ్లే బందీలు అని అనుకుంటాం. నిజంగా వాళ్ళు జైల్లో నుంచి బయటికి రావడానికి ఎంతో తపిస్తూ ఉంటారు. ఎందుచేతనంటే? ఎవరికైనా జైలు జీవితం చాలా దుర్భరం, ఇబ్బందికరం, జీవించలేరు కూడా.

ఆ బందీలో నుంచి బయట పడాలని ఎంతో తపన పడుతూ వుంటారు. అందుకే జైలు శిక్ష పడుతుందంటే ఎవరైనా ఎంతో భయపడతారు. ఎందుకు అంత భయం? జైల్లో కూడా అన్నీ ఇస్తారు, టైం ప్రకారం తిండి పెడతారు, పడుకోవడానికి ఉంటుంది, అన్నీ ఉంటాయి. అయినా సరే జైల్లోకి వెళ్ళకూడదని, ఒకవేళ వెళ్ళినా! బయట పడాలని ఎంతో ప్రయత్నం చేస్తూ ఉంటారు.

మనం ఏమనుకుంటామంటే? ఆ జైల్లో ఉన్నవాళ్లే బందీలు అనుకుంటాం. కానీ మనమందరం కూడా బందీలై ఉన్నాం. ఈ విషయం చాలామందికి తెలియదు. ఇప్పుడు బయట మనం చూసే ఆ జైళ్ళన్నీ మానవుడు నిర్మించిన జైళ్ళు, కానీ భగవంతుడు నిర్మించిన అతి పెద్ద జైలే ఈ భూమి. తప్పులు చేసిన వాడిని జైల్లో పెడతారు, కాని భగవంతుడు నిర్మించిన ఈ జైల్లో కర్మలు చేసిన వారిని పెడతారు.

మానవుడు ఏర్పాటు చేసిన జైల్లో పూర్తిగా శిక్ష అనుభవిస్తే వారు బందీనుంచి బయట పడతారు. ఈ భూమి అనే జైల్లోనుంచి కర్మలు లేకుండా

చేసుకుంటే వీరు కూడా ఈ బంధీకానాలో నుంచి బయటపడతారు. మానవులు నిర్మించిన జైల్లో బందీలు ఎలా ఇబ్బందులు పడుతూ ఉంటారో? అలాగే మానవులు ఈ భూమి అనే జైల్లో కూడా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు.

కొంచెం ఆలోచించండి! భూమిమీద ఎవరు సుఖంగా ఉన్నారు? ఎవరి జీవితం ఎవరికి తృప్తిగా వుంది? ఎవరికి కష్టాలు లేవు? ఏదో కొన్నాళ్ళు బాగుంది అనుకుంటాం! మళ్లీ ఏదో సమస్య, ఎందుకురా ఈ జీవితం? అని అనిపిస్తుంది. అందుకే కొంతమంది ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారు.

చనిపోవడం అన్నది మానవుల  చేతుల్లో లేదు. కావాలంటే చూసుకోండి, నేను వెళ్ళిపోతాను అంటే వెళ్ళి పోగలరా?  అది ఎవరి చేతుల్లోనూ లేదు. ఎన్నాళ్ళు వుండవలసి వుందో అన్నాళ్ళు భూమి మీద వుండవలసిందే! నువ్వు తెచ్చుకున్న కర్మలు అన్ని అనుభవించేదాకా వుండవలసిందే. ఆఖరికి 80, 90 ఏళ్ళ ముసలోడైనా వారు అనుభవించ వలసిన కర్మలు పూర్తి అవ్వకపోతే మంచం మీద పడి అనుభవిస్తూ జీవిస్తాడు కానీ పైకి వెళ్ళలేడు.

ఈ జన్మలోనే వాడు అనుభవించ వలసిన కర్మలన్నీ పూర్తి అయిపోతే అప్పుడు ఈ జీవితంలో నుంచి బయట పడతాడు. పత్రి గారు కొన్ని సందర్భాల్లో చెప్పడం జరిగింది. నువ్వు భూమ్మీద చేయవలసిన పని ఉన్నా, అనుభవించ వలసిన కర్మలు ఉన్నా ఎటువంటి పరిస్థితిలో నీకు చావు రాదు అంటారు.

అందుకే మీరు గమనించండి కొన్ని కొన్ని యాక్సిడెంట్లు అవుతాయి. ఓ బస్ యాక్సిడెంటో,  ఫైర్ యాక్సిడెంటో, లేకపోతే ట్రైన్లో

కొన్ని చోట్ల అంటుకు పోవడం కూడా జరుగుతూ ఉంటాయి. ఇటువంటి యాక్సిడెంట్లో అందరూ పోతారు వీడు ఒక్కడే బతుకుతాడు, ఇలాంటివి ఎన్నో జరిగాయి.

మీరు అసలు జన్మలు వద్దనుకున్నా జీవితం వస్తుంది. ఎప్పటి వరకు? కర్మలు వున్నంతవరకు. అలాగే ఇక్కడ జైల్లో ఆ నేరస్తుడు వాడికి ఎన్నాళ్ళ శిక్ష పడితే అన్నాళ్ళు ఉండాల్సిందే. వాడు తెలివి తేటలు ఉప యోగించి తప్పించుకున్నాడు అనుకోండి! మళ్లీ పట్టుకుంటారు, ఇంకా శిక్ష పెరుగుతుంది. అంతకుముందు మూడు మాసాలు శిక్ష పడితే, ఇప్పుడు ఆరు మాసాలు శిక్ష పడుతుంది, తప్పించుకున్నాడని చెప్పి వాడిని సెంట్రల్ జైల్లో పెడతారు, చీకటి కొట్టులో పెడతారు, ఫ్రీగా వదలరు. ఏదో క్రిందో మీదో బాధపడి ఆ మూడు నెలల శిక్ష పూర్తి చేసుకుంటే బయటికి వచ్చేవాడు, కంగారు పడినందుకు ఎంత తేడా వచ్చిందో చూడండి.

ఈ భూమి అనే జైలు నుంచి కూడా తప్పించుకోవడానికి వీలు లేదు, తప్పించుకోవడానికి కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటారు. జైల్లోనుంచి తప్పించుకున్న వాడి పరిస్థితి ఎలా ఉంటుందో, ఆత్మహత్య చేసుకున్న వాడి పరిస్థితి కూడా అంతే దారుణంగా తయారవుతది.

అందుకే పత్రి గారు ఎటువంటి పరిస్థితిలో ఆత్మహత్య చేసుకోకు అని చెప్తారు. ఇంకంతకన్నా తెలివి తక్కువతనం ఏదీ లేదు అంటారు. వాడి పరిస్థితి ఎలా ఉంటుంది అంటే పెనం మీద ఉన్నవాడు పొయ్యిలో పడతాడట. పెనం మీదే భరించలేనోడు! ఇక పొయ్యిలో ఏం భరిస్తాడు? అంత దారుణాతి దారుణంగా జీవితాలు తయారవుతాయి.

అందుచేత ఈ జన్మ ఆఖరు జన్మ చేసుకోవాలంటే? ఈ బంధంలోనుంచి బయట పడాలనే తీవ్ర కాంక్ష వుండాలి. దానికంటే ముందు నేను బంధంలో వున్నాను అన్నది ముందు గ్రహించాలి. శిరిడీ బాబా

వారు చెప్పింది ఇదే. ముందు మనం దీంట్లో నుంచి బయట పడాలంటే అసలు నేను బంధంలో ఉన్నాను అన్న సంగతి తెలుసుకోవాలి అంటారు. నేను బయట ఉన్నాను అనుకుంటే ఇక ప్రయత్నమే చేయడు.

నేను బంధంలో వున్నాను, ఇందులోనుంచి నేను బయట పడాలి అన్న ఆ అభిప్రాయం వస్తే, అప్పుడు ఆ ప్రయత్నం వుంటుంది. ఆ పరిస్థితి, ఆ రకమైన ఆలోచన ఎవరికి వస్తుంది అంటే? 300 నుంచి 350 జన్మలు దాటిన వాళ్లకి ఉంటుందట. ఒక రకంగా చెప్పాలంటే మీరందరూ అలాంటి వాళ్లే, అందుకే ఇందులోకి వచ్చారు.

అందరూ వచ్చారా? రావట్లేదు కదా? వాళ్ళకి అప్పుడే అక్కర్లేదు. అందుచేత శిరిడీ బాబా వుత్తినే అనలేదు.

**“ఎవడైతే తాను బద్ధుడనని అంటే బంధంలో ఉన్నానని గ్రహించి, ఆ బంధంలోనుంచి బయట పడటానికి కృత నిశ్చయుడై అంటే తీవ్రంగా నిర్ణయించుకున్నవాడై , ఇతర సుఖాలను లక్ష్య పెట్టక, తీవ్రంగా శ్రమపడి అంటే బాగా కష్టపడి, ఆత్మ సాక్షాత్కారాన్ని అంటే మోక్షాన్ని అంటే దైవత్వాన్ని పొందటానికి ప్రయత్నిస్తాడో అలాంటి ప్రయత్నం చేసేవాడికే బయటపడే అర్హత ఉంటుంది”.**

మలయాళ స్వామి కూడా అదే అన్నారు. సాధారణంగా మనం ఏమనుకుంటాం? మనకి అది సాధ్యమా? ఆ మోక్షం రావడానికి ఇంకా ఎన్ని జన్మలు పడుతుందో? అని అనుకుంటాం. కానీ మనం కృత నిశ్చయులై , ఏమైనా సరే సాధించాలి అనే గట్టి పట్టుదల ఉండి శ్రద్ధగా ప్రయత్నం చేస్తే, ఈ జన్మలోనే సాధ్యమన్నారు.

అందరినీ భీమవరం ఎందుకు రమ్మంటానంటే? ఇంకా తెలుసు కోవాల్సిన విషయాలు ఎన్నో ఉన్నాయి, అవి తెలుసుకోవడానికే. అంతేకాదు

తీవ్ర ధ్యాన సాధన చేయాలి. ఈ సాధన అందరూ చేయలేరు, ఒక గంట కూడా కూర్చోలేరు. మరి మోక్షం ఎలా వస్తుంది? అందుకే భీమవరం రావాలంటాను.

చూడండి బ్రతకడానికి ఉదయం నుంచి సాయంకాలం వరకు ఎంత కష్టపడుతున్నారు? మరి దైవత్వం పొందడం అంటే సామాన్యమా? దానికి ఎంత కష్టపడాలి? ఎవరు చేయగలరు? ఆ కాంక్ష ఉన్నవారు, ఏమైనా సరే సాధించాలి అనేటువంటి పట్టుదల ఉన్నవారు చేయగలరు.

పత్రి గారు ఏమంటారంటే! నువ్వు ఏదైనా సాధించాలి అంటే చిన్న లక్ష్యం పెట్టుకోకు పెద్ద లక్ష్యం పెట్టుకో అంటారు. పరీక్ష వ్రాసేవాడు పాస్ అయితే చాలు అనుకోకూడదట. ఫస్ట్‌లో పాస్ అవ్వాలి, ఫస్ట్ ర్యాంక్ సాధించాలి అని పెట్టుకోవాలట. వారికి ఫస్ట్ రాకపోయినా! సెకండ్ అయినా వస్తుందట. పాస్ అవ్వాలనుకుంటే! ఫెయిల్ అవ్వచ్చు.

అలాగే ఈ ఆధ్యాత్మిక మార్గంలో ఏదో 10 జన్మల్లో, 20 జన్మల్లో సాధించాలని అనుకోకూడదు, ఈ జన్మలోనే ఏమైనా సాధించాలనే పట్టుదల మీలో ఉంటే, మరుజన్మలోనైనా సాధిస్తారు. అందుచేత లక్ష్యం చిన్నదిగా ఉండకూడదు.

మలయాళ స్వామి చెప్పినట్టు ఈ జన్మలోనే సాధించాలనే ప్రయత్నం ఉండాలి. అప్పుడే కచ్చితంగా ఈ జన్మ కాకపోయినా వచ్చే జన్మకైనా సాధించి తీరతాం.

# వేదవ్యాసుల వారు

వేదవ్యాసుల వారు బోధించినటువంటి యజుర్వేదంలోని తైత్తిరీయ ఉపనిషత్తులో చెప్పబడిన ఒక విషయం చెప్పుకుందాం.

**" యో వేద నిహితం గుహాయం"**

దీని అర్థం ప్రతి వ్యక్తి యొక్క హృదయమను గుహలో నిక్షిప్తమై ఆత్మ ఉంది. ఈ విషయం తెలిసినవాడే జ్ఞాని.

దీనికి వివరణ తైత్తిరీయ ఉపనిషత్తులో చెప్పబడినటువంటి మంత్రాలే "మంత్ర పుష్పం". మంత్ర పుష్పం అంటే ఆ ఉపనిషత్తులో చెప్పబడినటువంటి మంత్రాలు.

ఈ మంత్ర పుష్పం మూడు భాగాలుగా చెప్పబడింది. మంత్ర పుష్పంలోని మొదటి భాగం  మానవుడు పూజ చేస్తున్న "భగవంతుడు" అంటే ఆత్మ ఎంత గొప్పవాడో చెప్పబడింది.

మంత్ర పుష్పంలోని రెండో భాగంలో "ఆత్మ" అంటే భగవంతుడు మానవుల్లో ఏ రకంగా? ఎక్కడ ఉన్నాడో? చెప్పడం జరిగింది. అంటే పరమాత్మలో భాగమైన జీవాత్మ గురించి, మానవుల్లో జీవాత్మ ఉండే స్థానం గురించి, వర్ణించడం జరిగింది.

మూడవ భాగంలో అంతటి గొప్పవాడైన పరమాత్మ విషయంలో ఏం చేయాలో చెప్పడం జరిగింది.

సహజంగా మానవులకు ఒక సందేహం ఉంటుంది. మానవ శరీరంలోనే భగవంతుడు ఉన్నాడు అంటారు. కానీ ఎక్కడ ఉన్నాడు? ఏ భాగంలో ఉన్నాడు? అనేటువంటి సందేహం ఉంది. ఓ రకంగా చెప్పాలంటే ఆయన శరీరమంతా వ్యాపించి ఉన్నాడు. ఆయన శక్తి స్వరూపుడు కదా! ఆయన శక్తి శరీరమంతా వ్యాపించి వుంది, అణువణువు వ్యాపించి వుంది.

కానీ దానికి ఒక కేంద్ర స్థానం ఉంది. ఆ కేంద్ర స్థానమే

హృదయం. శరీరంలో ఆ హృదయంలో ఆత్మ ఏ రకంగా ఉంది? అన్నది ఈ మంత్ర పుష్పంలో రెండో భాగంలో చెప్పబడింది. మంత్ర పుష్పంలోని మంత్రాలు, వాటి అర్థం తెలుసుకుంటే మనకి ఇంకా బాగా అర్థం అవుతుంది. అందుచేత వాటిని వివరించుకుందాం.

1) **" పద్మకోశ ప్రతీకాశగ్ హృదయం చాప్యధో ముఖం"**

దీని అర్థం ఏంటంటే? భగవంతుడు ఉండేది హృదయ కమలంలోనే! దాన్నే పద్మ కోశం అని అంటారు. తామర మొగ్గ ఆకారంలో అధో ముఖంగా వ్రేలాడుతూ ఉంటుంది.

2) **"అధో నిష్ట్యా వితస్త్యాన్తే నాభ్యాముపరి తిష్ఠతి"**

అది బొడ్డుకు తొమ్మిది అంగుళాల పైన, కంఠానికి బెత్తుడు క్రిందా, గుండెకు ఒక అంగుళం కుడి వైపు ఉంటుంది. హృదయము అనగానే గుండె అనుకుంటారు! గుండె, హృదయం రెండూ ఒకటి కాదు. గుండెకి ఒక అంగుళం కుడివైపు ఉండే హృదయంలో ఉంటాడు ఆయన.

3) **"జ్వాల మాలాకులం భాతి విశ్వస్యాయ తనం మహత్"**

అక్కడ సమస్త ప్రపంచమునకు ఆధారమైన పరమాత్మ అగ్నిజ్వాలలా ప్రకాశిస్తూ ఉంటాడు.

4) **"సన్తతగ్ం శిరాభిస్తులమ్బ త్యాకోశ సన్నిభం"**

అక్కడి నుండి అనేక రక్తనాడులు శరీరమంతా వ్యాపించి వుంటాయి.

5) **"తస్యాంతే సుషిరగ్ం సూక్ష్మం తస్మిన్థ్సర్వం పతిష్ఠితం"**

ఆ మొగ్గ అంటే పద్మకోశం చివర చిన్న రంధ్రం అంటే ఖాళీ ప్రదేశం వుంది.

6) **తస్య మధ్యే మహా నగ్ని ర్విశ్వార్చి ర్విశ్వతో ముఖః?**
**సోగ్ర భుగ్వి భజన్ తిష్ఠన్నాహార మజరః కవిః?**

దాని లోపల గొప్ప అగ్ని ఉంది, దానిలో మంటలు శరీరంలో

అన్ని వైపులకు వ్యాపించి ఉంటాయి. ఆ అగ్నినే వైశ్యా నరాగ్ని అంటారు. ఆ అగ్నే మానవుడు భుజించే ఆహారాన్ని పచనం చేసి ఆ శక్తిని శరీరం అంతటికీ పంచుతుంది.

దీన్నే భగవద్గీతలో 15వ అధ్యాయంలో 14వ శ్లోకం ఇంకా వివరంగా చెప్పబడింది

**శ్లో॥ అహం వైశ్వానరో భూత్వా ప్రాణినాం దేహమాశ్రితః ।**
**ప్రాణాపానసమాయుక్తః పచామ్యన్నం చతుర్విధమ్ ॥**

తాత్పర్యం:- నేను వైశ్యానరుడను! జఠ రాగ్నిగా ప్రాణుల యొక్క శరీరమును ఆశ్రయించి! ప్రాణ, అపాన వాయువులతో కూడుకొని నాలుగు విధములగు అన్నాన్ని పచనం చేయుచున్నాను అని దీని అర్థం. ఇక్కడ భగవంతుడు మానవులు తీసుకునే నాలుగు రకాలైన ఆహారాన్ని పచనం చేసేది కూడా నేనే అని చెప్తున్నాడు.

మరి ఆ నాలుగు రకాల ఆహారాలు ఏంటో చూద్దాం.

**1) భక్ష్యము :-** అంటే దంతాలతో కొరికి తినే కఠిన పదార్థాలు, పిండి వంటలు. కఠిన పదార్థాలు అంటే చెక్కిలాలు, జంతికలు, చేగోడీలు ఇలాంటివి. అలాగే కూరగాయలు, కఠినమైన పళ్ళు మున్నగునవి.

**2) భోజ్యము :-** నాలుకతో చప్పరించి మింగే మెత్తటి పదార్థాలైన అన్నం మొదలైనవి.

**3) లేహ్యము :-** నాలుకచే రుచి చూడబడు పచ్చళ్లు మొదలైనవి .

**4) చోష్యము :-** నోటిచే జుర్రబడు పాయసం, చారు, మజ్జిగా మొదలైనవి.

ఇలా నాలుగు రకాలుగా మానవుడు ఆహారాలు తీసుకుంటాడు. దీనిని బట్టి భగవద్గీతలో చూసినా మాంసాహారం మానవుడికి నిర్ణయించ బడలేదు అన్నది మనకి అర్థమవుతుంది. అందుకే మానవుడికి మాంసాహారం నిషిద్ధం అని పత్రి గారు చెప్తూ ఉంటారు. ఇలా వీటినన్నిటిని ఆ జఠరాగ్నే పచనం చేస్తుంది.

6) **తిర్యగూర్ధ్వ మధశ్శాయీరశ యస్తస్య సన్తతా ।**
**సన్తా పయతి స్వందేహ మా పాద తల మస్తక:**

ఆ అగ్నికి ముదిమియే లేదు అంటే? ముసలితనమే లేదు. ఇక్కడ ఇది ఎందుకు చెప్పబడింది అంటే? ముసలి తనం వస్తే వాళ్ళ శక్తి తగ్గిపోతూ ఉంటుంది. కాని హృదయంలో వున్న భగవంతుని యొక్క శక్తి తగ్గేది కాదు. దాని కిరణాలు అడ్డంగా, నిలువుగా, క్రిందుగా, మీదుగా, శరీరంలో పాదాల నుంచి శిరస్సు వరకు అన్ని ప్రక్కలకు ప్రసరించి ఉంటాయి.

7) **తస్య మధ్యే వహ్ని శిఖా అణి యోర్ధ్వా వ్యవస్థితః।**

ఆ కిరణాల మధ్య పైకి ప్రసరిస్తూ సన్ననిదైన ఒక అగ్నిశిఖ అంటే? అగ్ని జ్వాల ఉంది.

8) **నీల తోయదమధ్యస్తా ద్విద్యుల్లేఖేన భాస్వరాః**

అది నల్లని మేఘము మధ్యలో మెరుపు తీగ ఎలా ప్రకాశిస్తూ వుంటుందో! అలాగే ప్రకాశిస్తూ ఉంటుంది. వర్షాకాలంలో మెరుపులు ఎంత కాంతివంతంగా ఉంటాయో ఇక్కడ అలాగే ప్రకాశిస్తూ వుంటుందట.

9) **నీవార శూక వత్తన్వీ పీతా భాస్వత్వ సూపమా**

ఆ అగ్నిజ్వాల వరిముల్లు ఎంత సన్నగా ఉంటుందో! అంత సన్నగా, పసుపు పచ్చరంగు కలిగి, అణువులా ఉంటుంది, చక్కగా ప్రకాశిస్తూ ఉంటుంది.

10) **తస్యా శ్శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితః।**

ఆ అగ్నిజ్వాల మధ్య పరమాత్మ ఉన్నాడు. ఆ హృదయం అనే పద్మకోశంలో ఉన్నటువంటి అగ్నిజ్వాల లో పరమాత్మ ఉన్నాడు. అంటే? ఆత్మ ఉంది.

దీన్ని బట్టి మంత్ర పుష్పంలో పరమాత్మ మానవ శరీరంలో ఎక్కడ ఉన్నాడు? అన్న విషయం చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. అంటే మానవుని హృదయంలోనే భగవానుడు ఉన్నాడు అని చెప్పడం జరిగింది.

సాధారణగా మానవులు ఏం చేస్తారంటే? పూజ అయిపోయాక ఆ పూజారులు అక్కడ ఉన్న వాళ్ళందరి చేతిలో పుష్పాలు పెడతారు, ఈ మంత్ర పుష్పం మంత్రాలన్నీ చదువుతారు.

చదవడం అయిపోయాక ఆ పుష్పాలు కొన్ని డబ్బుల తోటి పళ్ళెంలో వేస్తారు. అప్పుడు ఆ పూజారులు ఆ పుష్పాలు ఆ విగ్రహ పాదాల దగ్గర వుంచుతూ గోత్రనామాలు చదువుతారు. అప్పుడు పూజ పూర్తి అయింది అని భావిస్తారు. అందుచేత మంత్ర పుష్పము అంటే? మంత్రాలు చదివి, ఆ పుష్పాలు పాదాల దగ్గర ఉంచి, కావలసిన కోరికలు కోరడం కాదు.

మంత్ర పుష్పము యొక్క అర్థం అంతటి గొప్పవాడైనా భగవంతుని ధ్యానం చేయమనే అర్థం. మరి మనమంతా ఆ పనే చేస్తున్నాం. తైత్తిరీయ ఉపనిషత్తులో వ్యాస భగవానుడు వ్రాసినటువంటి ఆ మంత్ర పుష్పంలో ఏం చెప్పబడిందో? ఆ రకంగానే మనమంతా ఆ హృదయంలో ఉన్నటువంటి ఆత్మను అంటే భగవానుడిని ధ్యానిస్తున్నాం. అది కూడా "శ్వాస మీద ధ్యాస" ఉంచినప్పుడే ఆ హృదయంలోనికి మనం చేరుకోగలుగుతాం.

ధ్యానంలో ముందు కళ్ళు మూసుకుంటే శరీరం లోపల వుంటాం, ఆలోచనలు వస్తాయి, 'శ్వాస మీద ధ్యాస' వుంచినప్పుడు ఆలోచనలు ఆగిపోతాయి, అక్కడ మనసు అనేది ఉండదు, అప్పుడు ఏం చేస్తామంటే? హృదయంలో ఉన్న ఆత్మతో మనం ఉండగలుగుతాం. ఆ సమయంలో అలా ఉండగా ఉండగా భగవంతుని యొక్క లక్షణాలు, శక్తులు ఒక్కొక్కటి కొద్ది కొద్దిగా మనకు సంక్రమిస్తాయి.

మీరు ఎన్ని గంటలు ఆ భగవంతునితో, ఆ పరమాత్మతో వుండగలుగుతారో మీరు అంత గొప్పవారు అవుతారు. అందుకే ఎవరు ధ్యానం ఎక్కువ చేస్తారో వారిలో భగవంతుని లక్షణాలు పెరుగుతూ వుంటాయి. ధ్యానం చేయకపోతే మామూలు మానవుడిలాగే ఉంటారు. అందుచేత ఎన్నో జన్మలు అక్కర్లేదు కృషి చేయండి ఈ జన్మలోనే దైవంగా మారిపోతారు. అందుకే పత్రిగారు మానవుడు మాధవుడిగా మారాలి అంటారు.

## తటవర్తి దంపతుల YouTube ఛానెల్ Subscribe చేసుకోవాలంటే

**a) Whatsapp group** లో మీకు పంపబడుతున్న **Youtube** లింక్ మీద నొక్కినప్పుడు **Tatavarthy Veera Raghava Rao** ఛానెల్ **open** అవుతుంది. **Open** అవ్వగానే **subscribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

లేకపోతే **www.tst.org.in/videos/** ఓపెన్ అయిన తరువాత **I** లో **Tatavarthy Veera Raghava Rao** పేరు మీద నొక్కండి. **II & III** లో వున్న పేరు మీద నొక్కండి. ఛానెల్స్ **Open** అవుతాయి. **Open** అవ్వగానే **subcribe** కనిపిస్తుంది. దాని మీద నొక్కితే **subscribe** అవుతారు. ప్రక్కనే వున్న **bell button** నొక్కితే ప్రతీ రోజు వచ్చే వీడియోలు చూడవచ్చు.

## తటవర్తి దంపతుల Website ద్వారా పొందే సమాచారము

**website address : www.tst.org.in**

**a)** తటవర్తి దంపతుల ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాల వివరములు మరియు **Google Maps Location** తెలుసుకోవచ్చు.


**b)** తటవర్తి దంపతుల మొత్తం పుస్తకాలు **PDF** రూపంలో కలవు. వాటిని ఉచితంగా **Download** చేసుకోవచ్చు. ఈ పుస్తకాలు తెలుగు, కన్నడ, హిందీ మరియు ఇంగ్లీషు భాషలలో వున్నాయి.

**c)** తటవర్తి దంపతుల సందేశాలు **Concept** వారీగా **YouTube Play lists** రూపంలో ఇవ్వడం జరిగింది.

**d)** తటవర్తి దంపతుల సందేశాల సారాంశము కొటేషన్స్ రూపంలో ఇవ్వడం జరిగింది.

**e)** తటవర్తి దంపతుల ఫోటోలు కూడా చూడవచ్చు.

**5.** భీమవరంలో ప్రతి నెలా 1, 2, 3 తేదీలలో జరిగే ఉచిత ఆత్మజ్ఞాన శిక్షణా తరగతుల రిజిస్ట్రేషన్ కొరకు సంప్రదించవలసిన నెంబరు : **సింధూర, 8555995217**



# పత్రి గారి పుస్తకములు

| | | |
|---|---|---|
| 1) జ్ఞానరసగుళికలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 2) పరమగురువుల ప్రబోధాలు (పత్రీజీ) | - | రూ.160/- |
| 3) యోగుల సందేశాలు | - | రూ.160/- |
| 4) జ్ఞాన సందేశాలు | - | రూ.160/- |
| 5) పత్రీజీ సందేశాలు | - | రూ.160/- |
| 6) విజ్ఞానసారం | - | రూ.160/- |
| 7) ధ్యానం (పత్రీజీ) | - | రూ.60/- |

## తటవర్తి దంపతుల Zoom కార్యక్రమాలు చూడాలంటే?

**a)** ప్రతిరోజూ ఉదయం Zoom లో 4 to 6.30 a.m. Silence Meditation మరియు 6.30 to 7.30 a.m. వరకు **ఆత్మజ్ఞాన సందేశాలు**

**Zoom I.D. :2413823868, Password : RAO**

**b)** పై కార్యక్రమము **6.30 to 7.30 a.m.** వరకు **Youtube**లో కూడా **Live** ఇవ్వబడుతుంది.

**c)** ఎవరైతే **TVR & TRL Whatsapp** గ్రూపులో వుంటారో వారికి **Zoom Link & You Tube Links** మరియు తటవర్తి దంపతుల క్లాసుల వివరాలు పంపడం జరుగుతుంది. వారు **సింధూర: 8555995217** నెంబరు తప్పనిసరిగా **save** చేసుకోవాలి.

**d)** తటవర్తి వారి వాట్సాప్ గ్రూపులో జాయిన్ కావాలనుకునేవారు వీరిని సంప్రదించండి. సింధూర: 85559 95217, మధు: 78939 17364 లేకపోతే **www.tst.org.in Open** చేసిన తర్వాత **Join in Whatsapp group** లింక్ మీద నొక్కండి.

# తటవర్తి వీరరాఘవరావు గారి రచనలు

1) జీవితశాస్త్రం (మొదటి భాగం) - రూ.130/-
2) జీవితశాస్త్రం (రెండవ భాగం) - రూ.130/-
3) జీవిత సత్యాలు - రూ.130/-
4) భగవంతుడంటే - రూ.130/-
5) సత్యమార్గం - రూ.160/-
6) ఆత్మ శాస్త్రం - రూ.130/-
7) ధ్యాన శాస్త్రం - రూ.130/-
8) భగవద్గీతా సారం - శ్రీ కృష్ణ సందేశం -రూ.160/-
9) ధ్యాన శక్తి - రూ.130/-
10) తెలుసుకోండి - రూ.130/-
11) జీవిత సూక్ష్మాలు - రూ.130/-
12) మరణించక ముందే మరణించాలి - రూ.130/-
13) "గైడింగ్" ధ్యానం ఎందుకు కాదు? - రూ.120/-
14) గీతాసందేశం - రూ.120/-
15) ఉపమాన ధ్యాన సందేశాలు -రూ.110/-
16) మెహర్‌బాబా సందేశాలు - రూ.100/-
17) కర్మ సిద్ధాంతం - రూ.80/-
18) ధ్యానమంటే ? - రూ.80/-
19) త్రివిధాలు - రూ.80/-
20) ఉత్తమ పురుషుడు - రూ.80/-
21) శాస్త్రాల అర్థం- అంతరార్థం - రూ.70/-
22) ఆత్మజ్ఞానం ఎందుకు? - రూ.70/-
23) జ్ఞాన జ్యోతి - రూ.70/-
24) జ్ఞాన కుసుమాలు - రూ.70/-
25) మరణం తర్వాత కూడా వచ్చేవి - రూ.70/-
26) షిరిడీ సాయి సందేశాలు - రూ.70/-
27) విద్యార్థుల వికాసానికి ధ్యాన విద్య- రూ.70/-
28) బుద్ధుని సందేశాలు - రూ.70/-
29) భూతదయే దైవత్వం - రూ.70/-
30) ఆత్మహంతకులంటే ఎవరు?- రూ.70/-
31) స్త్రీ జన్మల్లో నేర్చుకునేవి, పురుష జన్మల్లో నేర్చుకునేవి - రూ.70/-
32) దుఃఖ నివారణామార్గం - రూ.60/-
33) బ్రహ్మాజ్ఞానం - రూ.60/-
34) ధ్యానం (పత్రీజీ) - రూ.60/-
35) ధ్యానం వల్లనే జ్ఞానం - రూ.60/-
36) అతీంద్రియ శక్తులు - రూ.60/-
37) ఆలోచించండి - రూ.60/-
38) నిర్వాణ మార్గం - రూ.60/-
39) ధ్యానులకు సూచనలు - రూ.60/-
40) యోగీశ్వరుల సందేశాలు - రూ.60/-
41) సంకల్పమంటే? - రూ.50/-
42) ఈ జీవితం ఎందుకు? - రూ.50/-
43) ఆశ్చర్యం... ఆశ్చర్యం - రూ.50/-
44) ఆర్థిక పరిస్థితి పెంచుకోవాలంటే- రూ.50/-
45) మహాత్ముల సందేశాలు - రూ.40/-
46) సత్యం - రూ.40/-
47) చక్రాలు - రూ.40/-
48) గురువును గుర్తించడం ఎలా? - రూ.40/-
49) భాగవత సన్నివేశాల అంతరార్థం- రూ.40/-
50) మౌన ధ్యానం - రూ.40/-
51) మనం ఇహలోకవాసులమా? పరలోకవాసులమా? -రూ.20/-
52) శాకాహారమే మానవాహారం - రూ.15/-
53) అహింస మరియు శాఖాహారం- రూ.15/-

పుస్తకముల కొరకు : తటవర్తి వీర రాఘవరావు, తటవర్తివారి వీధి,
భీమవరం-1. ప॥గో॥జిల్లా. ఆం.ప్ర. సెల్: 9440309812,



యోగీశ్వరులు అంటే సామాన్యమైన వారు కాదు, యోగుల్లో గొప్పవారు. వారినే బుద్ధుడు ఉత్తమ పురుషుడు అన్నారు. శ్రీకృష్ణుల వారు పండితుడు అన్నారు. పత్రి గారు యోగీశ్వరుడు అన్నారు. అందరూ ఆ స్థాయికి రావాలన్నదే వారి లక్ష్యం. ఆ స్థాయికి చేరుకోవాలి అంటే ఏం చేయాలో వారు సామాన్య మానవులకీ బోధించారు.

యోగీశ్వరులు దేహానికి ప్రాముఖ్యం ఇవ్వలేదు. కారణం దేహం అశాశ్వతం, కొన్నాళ్ళు వుంటుంది, తర్వాత బూడిదలో కలిసి పోతుంది, అంటే నశించి పోతుంది. కానీ ఆత్మ శాశ్వతం, అందుకే వారు ఏం చెప్పినా ఆత్మ గురించే, ఆత్మ కోసమే చెప్తారు.

ఆత్మకు ఉపకారం చేస్తేనే మోక్షం అని మర్చిపోకూడదు. అందుకే పత్రి గారు ఆత్మకు లాభం కలిగించే సేవలే చేయాలనేవారు.

సత్యాన్ని అంటే ఆత్మను వదలకండి, ఆత్మజ్ఞానం సంపాదించుకోండి, ఆత్మజ్ఞానాన్ని అందరికీ బోధించండి, మీకు కూడా ప్రకృతి సహకరిస్తుంది.

- బ్రహ్మర్షి తటవర్తి వీరరాఘవరావు

రూ.60/-